ప్రజాశక్తి

మంగళవారం 9 మే 2023

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

నాణ్యమైన విద్య ఏదీ ?

◆ కెజిబివిల్లో బోధనా సిబ్బంది కొరత ◆ పనిచేస్తున్న వారిపై ఒత్తిడి

◆ జీతం తక్కువ కావడంతో మధ్యలోనే మానివేత ◆ పది ఫలితాలపై ప్రభావం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి



నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించాల్సిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కెజిబివి)ల్లో పూర్తి స్థాయి బోధనా సిబ్బందిని ప్రభుత్వం నియమించని ఫలితంగా సరైన ఫలితాలు సాధించలేకపో తున్నాయి. శాశ్వత ప్రాతిపదికన పోస్టులు భర్తీచేయకుండా ఏళ్ల తరబడి సిఆర్‌టి, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, పార్ట్‌టైమ్, గెస్ట్ ఫ్యాకల్టీ పేర నియమించి సర్కారు కాలం నెట్టుకొస్తోంది. ఖాళీలను విద్యా సంవత్సరం ప్రారంభంనాటికి భర్తీ చేయకుండా తాత్సారం చేసి విద్యా సంవత్సరం మధ్యలో ఖాళీల భర్తీకి అనుమతిస్తోంది. బోధనా సిబ్బంది నియామకంలో ప్రభుత్వ నిర్లక్ష్యం పేద పిల్లల విద్యపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఈ ఏడాది ఇంటర్ ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకపోవడానికి, పది పరీక్షల్లో ప్రధానమైన సబ్జెక్టుల్లో బాలికలు ఫెయిలవడానికి ప్రభుత్వ తప్పిదాలే ప్రధానంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత బోధనా సిబ్బంది ప్రత్యేకంగా చూపిన శ్రద్ధతో పాసైన విద్యార్థులకు మార్కులు బాగా వచ్చాయి. ఇదే సందర్భంలో బోధన సిబ్బంది కొరతతో ప్రధానమైన సబ్జెక్టుల్లో విద్యార్థులు ఫెయిలయ్యారు. జిల్లాలో 20 కెజిబివిల్లో పది పరీక్షలు రాసిన 750 మంది బాలికల్లో 619 మంది ఉత్తీర్ణులయ్యారు. 131 మంది ఫెయిలయ్యారు. ఒకటి నుంచి రెండు, మూడు సబ్జెక్టులు ఫెయిలైన విద్యార్థులు వీరిలో ఉన్నారు. 96 మంది ఒక్క లెక్కల్లోనే తప్పారు. అలాగే తెలుగులో 19 మంది, హిందీలో 10, ఇంగ్లీష్‌లో ఇద్దరు, ఫిజికల్ సైన్సులో 33, బయలాజికల్ సైన్సులో 31, సోషల్‌లో 14 మంది తప్పారు. సబ్జెక్టు టీచర్ల భర్తీ నవంబరులో జరిగింది. దాదాపు విద్యా సంవత్సరం అర్ధభాగంలో గెస్ట్ ఫ్యాకల్టీని నియమించడంతో పాఠ్యాంశాలు పూర్తిచేసి, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి పరీక్షలకు సిద్ధంచేసే అవకాశం ఫ్యాకల్టీకి లేకుండాపోయింది.

ఫలితాలపై ప్రభావం ఇలా..

చీడికాడ కెజిబివిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి, రాంబిల్లి కెజిబివి 59 శాతానికి పరిమితం కావడానికి ఈ కింది అంశాలు కారణంగా ఉన్నాయి. చీడికాడ కెజిబివిలో ఇంగ్లీష్, బయలాజికల్ సైన్సు ఫ్యాకల్టీ లేకపోవడంతో విద్యార్థులకు బోధన సమస్య లేకుండా నవంబరులో గెస్ట్ ఫ్యాకల్టీని నియమించే వరకు ప్రిన్సిపాల్ ఇంగ్లీష్ బోధించగా, సోషల్ టీచర్ బయాలజీ బోధించారు. దీంతో ఇక్కడ మంచి ఫలితాలు వచ్చాయి.

రాంబిల్లి కెజిబివిలో లెక్కలు టీచర్ మెడికల్ లీవ్ పెట్టారు. ఫిజికల్ సైన్సు, హిందీ టీచర్లను మిగతా 2లో..

క్షేమంగా రండి..!

మణిపూర్ నుంచి స్వస్థలాలకు పయనమైన యువకులు

ప్రజాశక్తి - కొత్తకోట, పాడేరు టౌన్

మణిపూర్ అల్లర్ల నేపథ్యంలో అక్కడి నుంచి ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన పలువురు యువకులు స్వస్థలాలకు సోమవారం బయలుదేరారు. దీంతో వారి కుటుంబీకుల్లో కాసింత ఆనందం తొణికి సలాడుతోంది. రావికమతం మండలం దొండపూడి గ్రామానికి చెందిన కొప్పాక జశ్వంత్ మణిపూర్ ఐఐటిలో మూడో సంవత్సరం చదువుతున్నాడు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న అల్లర్లు వల్ల కాలేజీలో బిక్కు బిక్కుమంటూ గడిపాడు. ఇక్కడి నుంచి తల్లిదండ్రులు ఫోన్ చేయగా పరిస్థితులు భయాందోళనగానే ఉన్నాయని వివరించడంతో తల్లిదండ్రులైన కొప్పాక అప్పారావు, ఆదిలక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్కడ ఉన్న విద్యార్థులందరినీ ప్రత్యేక విమానాల్లో సురక్షితంగా ఎపికి తరలిస్తూ చర్యలు చేపట్టడం కాసింత ఉపశమనం కలిగించింది. అధికారులు జశ్వంత్‌ను కలిసి హైదరాబాద్ విమానం ఎక్కించారు. దీంతో ఆయన కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



మణిపూర్ నుంచి బయలుదేరిన పాడేరు యువకులు

అల్లూరి జిల్లాకు చెందిన ముగ్గురు విద్యార్థులు మణిపూర్‌లో చిక్కుకున్నట్లు అధికారులు గుర్తించారు. చదువు నిమిత్తం వారు అక్కడకు వెళ్లారు. అక్కడ జరుగుతున్న అల్లర్ల నేపథ్యంలో వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని గడిపారు. తమ పిల్లల్ని క్షేమంగా జిల్లాకు రప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని తల్లిదండ్రులు కొన్ని రోజులుగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ మేరకు అక్కడ చదువుతున్న ఎపి మిగతా 2లో..

కొనసాగుతున్న క్లాప్ డ్రైవర్ల ఆందోళన

▶ వార్త 2లో..

గ్రంథాలయాల్లో వేసవి శిబిరాలు ప్రారంభం

▶ వార్త 8లో..

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్‌లో ఎయు విద్యార్థికి చోటు

▶ వార్త 2లో..

11న విశాఖలో సిఎం బిజీబిజీ

పలు కార్యక్రమాలకు హాజరు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, ఎంవిపి.కాలనీ

ఈ నెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నంలో బిజీబిజీగా గడపనున్నారు. సిఎం పర్యటన వివరాలను ముఖ్యమంత్రి అదనపు ప్రత్యేక కార్యదర్శి కె.నాగేశ్వర్ రెడ్డి సోమవారం సాయంత్రం ఓ ప్రకటనలో వెల్లడించారు. 11న మధ్యాహ్నం 2:20 గంటలకు గన్నవరం విమానాశ్రయంలో సిఎం బయలుదేరి 3:20కి విశాఖ చేరుకుంటారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 4:00 గంటలకు పిఎం.పాలెంలోని వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియానికి వస్తారు. అక్కడ బి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ప్రారంభిస్తారు. అక్కడ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వైఎస్ఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. తదుపరి అదే వేదికపై భీమిలి నియోజకవర్గానికి చెందిన స్థానిక నాయకులతో భేటీ అవుతారు. అక్కడి నుంచి 4:50 గంటలకు బయలుదేరి 5:05 గంటలకు ఆరిలోవలో ఉన్న అపోలో హాస్పిటల్స్‌కు చేరుకుంటారు. అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. రేడియేషన్ పరికరాలను పరిశీలించి అక్కడ కార్యక్రమంలో ప్రసంగిస్తారు. 5:35 గంటలకు బయలుదేరి 5:50 గంటలకు బీచ్ రోడ్డుకు చేరుకొని అక్కడ నిర్మించిన సీ-హారియర్ మ్యూజియాన్ని, రాంనగర్ వద్ద నిర్మించిన కమర్షియల్ కాంప్లెక్స్‌ను, ఎంవిపి కాలనీలో నిర్మించిన ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనాలను ప్రారంభించనున్నారు. వీటితోపాటు ఎండాడలో నూతనంగా నిర్మించనున్న కాపు భవన్, భీమిలిలో మిగతా 2లో..



గవర్ల అనకాపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో డ్యాన్స్‌లతో ఆకట్టుకున్న విద్యార్థులు

ఘనంగా మేడే సంబరాలు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు వార్త 8లో..

చలివేంద్రాల నిర్వహణలో అక్రమాలు : సిపిఎం

ప్రజాశక్తి - కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ : జివిఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రాలపై పర్యవేక్షణ సక్రమంగా లేదని, వీటి నిర్వహణలో అక్రమాలు చోటుచేసుకున్నాయని, బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు డిమాండ్ చేశారు. స్పందనలో ఈ మేరకు జివిఎంసి కమిషనర్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. వేసవి ఎండ తీవ్రతవల్ల ప్రజల దాహార్తిని తీర్చడానికి జివిఎంసి ఆధ్వర్యంలో నగర పరిధిలో సుమారు 184 చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. వీటి నిర్వహణ కోసం 45 రోజులకుగాను రమారమి రూ.75 లక్షలను జివిఎంసి కాంట్రాక్టర్లకు చెల్లిస్తోందని తెలిపారు. ప్రతిపాదిత చలివేంద్రాల తాటి ఆకుల షెడ్లు నాసిరకంగా ఉన్నాయన్నారు. పరిశుభ్రత లేదన్నారు. అత్యధిక చోట్ల నీరునిల్వకు ప్లాస్టిక్ డ్రమ్ములు లేవని, కుండల్లో మంచినీరు అయిపోతే తిరిగి నింపడానికి, దాహార్తిని తీర్చుకోవాటానికి వచ్చే వారికి మంచి నీరు పోసే వ్యక్తి కూడా ఎక్కువ చోట్ల లేరని అన్నారు. కానీ 184 కేంద్రాల్లో మంచి నీరు పోయటానికి ఒక్కో మనిషికి రోజుకు రూ.450ని జివిఎంసి కాంట్రాక్టర్లకు చెల్లిస్తోందన్నారు. మనిషిని పెట్టకుండానే కాంట్రాక్టర్లు జివిఎంసి నుంచి డబ్బులు తీసుకుంటున్నారని తెలిపారు. 78వ వార్డులో రెండు చోట్ల చలివేంద్ర కేంద్రాలు పెట్టారని, అక్కడ నీరునిల్వ ఉంచటానికి ప్లాస్టిక్ డ్రమ్ములు లేవని, మంచి నీరు పోసే మనిషి లేరని తెలిపారు. ఇదే పరిస్థితి నగరంలో అత్యధిక చోట్ల ఉందన్నారు. చలివేంద్రాల నిర్వహణపై జివిఎంసి పర్యవేక్షణ కొరవడిందని తెలిపారు. జి-20 పనుల్లో జరిగిన కోట్లాది రూపాయల అవినీతి మరకలు మాయకముందే చలివేంద్రాల నిర్వహణలో మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

నాణ్యమైన విద్య ఏదీ ?

కొంతకాలం తరువాత నియమించినప్పటికీ ఫిజికల్ సైన్సు టీచర్ రెండు నెలలు పనిచేసి మానేశారు. లెక్కలు బోధించే టీచర్‌ను జనవరి నుంచి సర్దుబాటు చేశారు. ఫిజికల్ సైన్సు క్లాసుల బోధన సరిగా జరగలేదు. ఇక్కడ ప్రిన్సిపాల్ లేకపోవడంతో బయాలజీ టీచర్‌కు ప్రిన్సిపాల్ బాధ్యతలు అప్పగించారు. విద్యార్హతలు కలిగిన అభ్యర్థులను గెస్ట్ ఫ్యాకల్టీగా కేవలం రూ.12,500 జీతానికి మాత్రమే నియమిస్తుండటంతో వారు ఆసక్తి చూపడంలేదు. గెస్ట్ ఫ్యాకల్టీగా కొద్ది రోజుల పనిచేసినా ఇంటి నుంచి స్కూల్‌కు వచ్చేపోయేందుకు ఆ జీతం సరిపోకపోవడంతో మధ్యలోనే వారు మానేస్తున్నారు. ఈ పరిస్థితి కెజిబివిల్లో గతంలోనూ ఉత్పన్నమైంది. అయినప్పటికీ ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన నియామకాలు చేపట్టలేదు. మరోపక్క ఎంతో కాలంగా పనిచేస్తున్న బోధనా సిబ్బందికి ఇతర పాఠశాలల రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా జీతం ఇవ్వడంలేదు. ఉద్యోగ భద్రత, సరైన జీతం లేకపోవడంతో పూర్తిస్థాయిలో పనిచేయడానికి బోధన సిబ్బంది ముందుకు రావడంలేదు. దీంతో పేద విద్యార్థుల పరీక్షలపై ఈ ప్రభావం పడుతోంది.

11న విశాఖలో సిఎం బిజీబిజీ

నిర్మించనున్న ఫిష్ లాండింగ్ సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్నారు. 6:10 గంటలకు బీచ్ రోడ్డులో ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్న పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కుమారుని వివాహ వేడుకలో పాల్గొని అనంతరం అక్కడి నుంచి 6:50 గంటలకు రోడ్డు మార్గంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. 7:00 గంటలకు విశాఖ నుంచి విజయవాడకు తిరుగు ప్రయాణమవుతారు.

స్వల్ప వ్యవధిలోనే మళ్లీ పర్యటన

విశాఖకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పర్యటనల తాకిడి పెరిగిన విషయం తెలిసిందే. ఈ నెల 3న అదానీ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన విచ్చేసిన విషయం తెలిసిందే. పది రోజులు కూడా గడవకముందే ఆయన మళ్లీ వస్తున్నారు.

ప్రత్యేకతలివీ..

11న సిఎం ప్రారంభోత్సవాలు చేయనున్న వాటికి బోలెడు ప్రత్యేకలున్నాయి. సీ – హారియల్ అందులో ఒకటి. దేశంలోని పలు నావికాదళ సంస్థలు, ఐఎన్ఎస్ హంస, మెటీరియల్ ఆర్గనైజేషన్ (గోవా) నుంచి తెచ్చిన 560 రకాల ఎయిర్ క్రాఫ్ట్ నమూనాలు దీంట్లో ప్రదర్శనకు ఉంచనున్నారు. పర్యాటకులకు రక్షణ రంగంపై అవగాహన కల్పించేందుకు ఇది తోడ్పడనుంది. అలాగే ఎరీనా స్పోర్ట్స్ కాంప్లెక్స్ అత్యాధునిక హంగులతో ఆరు నెలల క్రితం నిర్మాణం పూర్తిచేసుకుని సిఎం వైఎస్ జగన్ రాక కోసం ఎదురుచూస్తోంది. ఇది వరకూ పలుసార్లు విశాఖకు సిఎం వచ్చినా ఎంవిపి కాలనీ అల్వార్‌దాస్ స్టేడియంలోగల ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనా ప్రారంభానికి షెడ్యూల్ ఇవ్వలేదు. ఈసారైనా సిఎం వస్తారని జివిఎంసి, విఎంఆర్‌డిఎ అధికారులు ఏర్పాట్లు చేశారు. అనుకున్నట్టుగానే ఇక్కడకు కూడా సిఎం హాజరై ప్రారంభం చేయనున్నారు. విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నిధులు రూ.19.50 కోట్లు, ఎంఎల్ఎ నిధులు రూ.4.50 కోట్లతో నిర్మాణం పూర్తయి ప్రారంభానికి ఎదురు చూస్తోందీ భవనం. 2019లో వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన నుంచి దీని నిర్మాణం చేపట్టారు. విఎంఆర్‌డిఎకు చెందిన సుమారు ఎకరా 3 సెంట్లలో దీన్ని అత్యాధునిక హంగులతో జివిఎంసి నిర్మాణం చేసింది. ఇదొక స్పోర్ట్స్ కాంప్లెక్స్‌గా విశాఖ నగరంలో వెలుగొందనుంది. దీంట్లో గ్రౌండ్ ఫ్లోర్ బాస్కెట్ బాల్ కోర్టును, ఆరు షటిల్ బాడ్మింటన్ కోర్టులను, ఒక వాలీబాల్ కోర్టును కలిగి ఉంది. సింథటిక్ ఫ్లోర్‌తో దీన్ని నిర్మాణం చేశారు. మొదటి అంతస్తులో ప్రత్యేకమైన డార్మిటరీని బాలబాలికల కోసం ఏర్పాటు చేశారు. టీవీ లాంజ్, బోర్డు రూమ్ ఉన్నాయి. చెస్, టేబుల్ టెన్నిస్, బిలియర్డ్స్ గేమ్స్‌నకు అనుగుణంగా ఎరీనాను రూపొందించారు. రెండు స్విమ్మింగ్ పూల్స్ కూడా ఉన్నాయి. ప్రత్యేమైన గదులు, ఓపెన్ జిమ్నాషియం ఉన్నాయి. రూఫ్ టాప్‌లో సోలార్ పేనల్స్‌ను ఏర్పాటు చేశారు. ఇన్ని ప్రత్యేకతలతో కూడిన వీటిని సిఎం ప్రారంభించనున్నారు.

చలివేంద్రాల నిర్వహణలో అక్రమాలు : సిపిఎం

కూడా అవినీతి ఛాయలు కనిపించటం రోత పుట్టిస్తోందన్నారు. నగర ప్రజల పన్నులతో వచ్చే ఆదాయాన్ని అవినీతిపరుల పాలు చేయడం భావ్యంకాదన్నారు.

క్షేమంగా రండి..!

విద్యార్థులను గుర్తించి వారి వివరాలను అధికారులు సేకరించారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మండలం నుంచి ఇద్దరు, హుకుంపేట మండలం నుంచి ఒకరు మొత్తం ముగ్గురు ఉన్నట్లు గుర్తించారు. వారిలో ఎన్ఐటి చదువుతున్న హుకుంపేటకు చెందిన కోరుబిల్లి హేమంత్ బాబు, ఐఐటి చదువుతున్న పాడేరు మండలానికి చెందిన బొంతు సాలియంట్ జాయ్ఫర్, పాంగి అనిల్ కుమార్ ఉన్నట్టు తెలియజేశారు. వీరిని తరలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేసింది. దీంతో వారు తమ స్వస్థలాలకు మంగళవారం రాత్రి చేరుకునే అవకాశం ఉంది. తమ పిల్లలు క్షేమంగా ఇంటికి చేరుకోవాలని తల్లిదండ్రులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఎయు విద్యార్థికి చోటు

ప్రజాశక్తి – ఎంవిపి.కాలనీ : ఆంధ్ర యూనివర్సిటీ తెలుగు విభాగంలో ఎంఎ తెలుగు మొదటి సంవత్సరం చదువుతున్న ఐ.రాణాప్రతాప్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించుకున్నారు. హైదరాబాద్ పఠాన్ చెరులో జాతీయ సాహిత్య సంబరాల్లో భాగంగా జరిగిన శతాధిక కవి సమ్మేళనంలో పాల్గొని 'అమ్మ నా మాతభాష' అనే కవితను రాణాప్రతాప్ చదివి వినిపించారు. దీనికిగాను జాతీయ సాహిత్య పురస్కారం, ప్రశంసా పత్రం, జ్ఞాపికతో పాటు కవి శ్రేష్ఠ బిరుదును నిర్వాహకులు ఆయనకు ప్రదానం చేసినట్లు ఎయు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అధ్యాపకులు, విద్యార్థులు యువకవి రాణాప్రతాప్‌కు అభినందనలు తెలియజేశారు.

హుదూద్ గృహాలను లబ్ధిదారులకు అందజేయాలి

సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు


జెసికి వినతిపత్రం అందజేస్తున్న గంగారావు

ప్రజాశక్తి – కలెక్టరేట్ : హుదూద్‌లో పూరి గుడిసెలు కోల్పోయి నిరాశ్రయులైన వారికి నిర్మించిన హుదూద్ గృహాలను లబ్ధిదారులందరికీ తక్షణం అందజేయాలని సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు డిమాండ్ చేశారు. సిఐటియు గోపాలపట్నం జోన్ కార్యదర్శి బి.వెంకటరావు, ఆ ప్రాంత హుదూద్ బాధితులతో కలిసి సోమవారం స్పందనలో జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ 2014లో వచ్చిన హుదూద్‌లో గోపాలపట్నం ప్రాంతానికి చెందిన అనేకమంది పేదల పూరి గుడిసెలు పూర్తిగా నేతమట్టమయ్యాయని తెలిపారు. అప్పట్లో సర్వే చేసి ప్రభుత్వం 228 మంది పేదలను గుర్తించి మధురవాడ ప్రాంతంలోని సర్వే నెంబరు 83లో జి ప్లస్ త్రీ పద్ధతిలో పక్కా గృహాలను నిర్మించిందన్నారు. హుదూద్ వచ్చి ఎనిమిది సంవత్సరాలు కావొస్తున్నా ఇంతవరకూ లబ్ధిదారులకు ఆ ఇళ్లను అప్పగించలేదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలన్నారు. ఈ విషయమై జెసి స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

కొనసాగుతున్న క్లాప్ డ్రైవర్ల ఆందోళన


నిరసన తెలుపుతున్న క్లాప్ డ్రైవర్లు, వారి కుటుంబీకులు

ప్రజాశక్తి – కలెక్టరేట్ : జివిఎంసిలో పనిచేస్తున్న క్లాప్ డ్రైవర్లకు జీవో 7 ప్రకారం రూ.18,500 వేతనం చెల్లించాలని, లేకుంటే సమ్మెకు వెళ్లక తప్పదని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు పి.వెంకట రెడ్డి హెచ్చరించారు. వేతన సమస్యపై జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి క్లాప్ డ్రైవర్లు సోమవారం నిరసన తెలిపారు. కొద్ది రోజులుగా వారు ఆందోళన కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం నిరసన అనంతరం జివిఎంసి ప్రధాన కార్యాలయం వరకు ప్రదర్శన చేపట్టారు. స్పందనలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ లేబర్ కమిషనర్ ఆదేశాల మేరకు వివక్షత లేకుండా జీవో 7 ప్రకారం రూ.18,500 వేతనం చెల్లించాలన్నారు. ఆప్కాస్ డ్రైవర్లకు ఇస్తున్నట్టు వేతనం ఇవ్వాలన్నారు. జాయింట్ లేబర్ కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేయడంపై మండిపడ్డారు. పిఎఫ్, ఇఎస్ఐ సదుపాయం కల్పించాలన్నారు. కార్యక్రమంలో అనిల్ కుమార్, అశోక్, అప్పన్న, రఫీ, సుధాకర్ రాజు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి – కలెక్టరేట్ : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి సందర్భంగా సోమవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో పినాకిల్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజా ఆరోగ్య వేదిక, ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరాన్ని టి.కామేశ్వరరావు పర్యవేక్షించారు. బిపి, సుగర్, ఇసిజి పరీక్షలు ఉచితంగా చేశారు. అలాగే మ్యాక్సీవిజన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. వి డిజిటల్ సౌజన్యంతో దంత పరీక్షలు చేశారు. దంతాల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. అవసరమైన వారికి మందులు ఇచ్చారు. డాక్టర్ కుప్పిలి సురేష్ సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం సభ్యులు ఎమ్ఆర్‌పి.రాజు, జిఎస్.రాజేశ్వరరావు, ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీ నాయకులు చంద్రమౌళి, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు ఎం.హరి, డివైఎఫ్ఐ నాయకులు సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ మెడికల్ క్యాంపును అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం పరిసర ప్రాంతాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు.

టేబుల్ టెన్నిస్ సంఘం రాష్ట్ర కార్యవర్గంలోకి శర్మ, నాయక్


శర్మ


నాయక్

ప్రజాశక్తి – ఎంవిపి కాలనీ

టేబుల్ టెన్నిస్ సంఘం రాష్ట్ర కార్యవర్గంలోకి విశాఖ జిల్లాకు చెందిన శర్మ, నాయక్ ఎన్నికయ్యారు. విశాఖపట్నం జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం అధ్యక్షులుగా ఉన్న జెకె.నాయక్‌ను ఎపి స్టేట్ టేబుల్ టెన్నిస్ సంఘానికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గానూ, విశాఖ జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్న డివిఎస్‌వై.శర్మను స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గానూ విజయవాడలో జరిగిన రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలిపారు.

సర్వీసింగ్ సెంటర్ ఏర్పాటు చేయరూ..

ప్రజాశక్తి – కలెక్టరేట్ : పుట్టుకతో చెవిటి, మూగ అంగవైకల్యం కలిగిన పిల్లలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కాంక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు నిర్వహించి ఉచితంగా అందజేసిన మెషిన్లు పాడైపోతున్నాయని, ఈ నేపథ్యంలో వాటి సర్వీసింగ్‌కు సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ బాధితులు కలెక్టరేట్ ఆవరణలో సోమవారం నిరసన తెలిపారు. వినికిడి మెషిన్లు కొద్దికాలం బాగా పని చేస్తున్నాయని, ఏ కారణం చేతనైనా అవి పాడైతే వాటిని రిపేర్ చేయడానికి రూ.20 వేలు వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని తెలిపారు. అనంతరం జెసి విశ్వనాథన్‌కు స్పందనలో వినతిపత్రం అందజేశారు.

ఉపాధ్యాయులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

ప్రజాశక్తి – కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, అక్రమ సస్పెన్షన్లను ఉపసంహరించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులపై వేధింపులు వీడాలని, ప్రతినెలా 1న జీతాలు చెల్లించాలని, పిఆర్‌సి బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎపి అమరావతి జెఎసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం స్పందనలో జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎపి అమరావతి జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, కో-చైర్మన్ ఎస్ఎ.త్రినాథరావు పాల్గొన్నారు.

767వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి – కలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి 767వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు కంచరపాలెం జోన్ ప్రధాన కార్యదర్శి ఒ.అప్పారావు, ఎపి రజక సంఘం కార్యదర్శి ఎం.ఈశ్వరరావు, బి.సింహాచలం, కె.లక్ష్మణరావు, పి.రాజు పాల్గొన్నారు.

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దండి

ప్రజాశక్తి – ఎంవిపి.కాలనీ : విశాఖను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు, ఉద్యోగస్తుల సహకారం ఎంతో అవసరమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె కాలుష్య నియంత్రణలో భాగంగా ఆరిలోవలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురి నుంచి వినతులు స్వీకరించారు.

స్పందనకు వినతుల వెల్లువ

ప్రజాశక్తి – ఎంవిపి కాలనీ : సోమవారం విశాఖ కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనకు 173 విజ్ఞప్తులు అందాయి. అలాగే జివిఎంసి స్పందనకు 95 వినతులు, డయల్ యువర్ మేయర్‌కు 16 ఫోన్ కాల్స్ వచ్చాయి. స్పందన వినతుల పరిష్కారంపై ప్రత్యేక దష్టి సారించాలని విశాఖ జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు.

ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా బిఆర్‌టిఎస్ పనులు

ప్రజాశక్తి-సింహాచలం: బిఆర్‌టిఎస్ బాధితులందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో న్యాయం చేస్తామని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక గౌరీ కల్యాణ మండపంలో సోమవారం సింహాచలం- అడివివరం రోడ్డులో నివసిస్తున్న బిఆర్‌టిఎస్ బాధితులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సింహాద్రి అప్పన్నపైనా, ఇక్కడ ఉన్న ప్రజల పైన అపారమైన అభిమానం, నమ్మకం ఉందని, అందరికీ మంచి జరగాలనే తలంపుతో ప్రయత్నం చేస్తున్నానని చెప్పారు. వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహులు మాట్లాడుతూ, సుమారు రెండు కిలోమీటర్ల మేర ఉన్న బిఆర్‌టిఎస్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న బాధితులందరికీ ఒకే విధంగా న్యాయం జరగాలన్నారు. గతంలో గోశాల నుంచి తొలిపావంచా వరకు ఇళ్ల కోల్పోయిన బాధితులకు డబల్ టిడిఆర్, కొంత కాంపెన్సేషన్ ఇచ్చి, స్థలాలు మాత్రం ఇంతవరకు కేటాయించలేదని తెలిపారు. ఇప్పుడు తొలి పావంచా నుంచి అడివివరం వరకు ఉన్న రెండో ఫేజ్ బాధితులకు నాలుగు టిడిఆర్‌లు ఇచ్చి నష్టపరిహారాన్ని ఇవ్వడంతో పాటు అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో సింహాచలం దగ్గరలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎసిపి శాస్త్రి, తహశీల్దార్ రమణయ్య, వైసిపి నాయకులు ఎర్రవరం బాబు, కొలుసు ఈశ్వరరావు, లంక సత్తిబాబు, స్థానిక టిడిపి నాయకులు సత్తివాడ శంకరరావు, పంచదార శ్రీనివాసరావు, లండ శ్రీను పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ముత్తంశెట్టికి వినతిపత్రం అందిస్తున్న బిఆర్‌టిఎస్ బాధితులు

నేరాలు ఘోరాలు

రైలు కింద పడి వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి -గోపాలపట్నం : గూడ్స్ రైలు కిందపడి ఓ వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన గోపాలపట్నం రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం సూర్యనారాయణ (55) శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి బతుకుతెరువు కోసం విశాఖ వలస వచ్చాడు. 89వ వార్డు పరిధి ఆదర్శనగర్‌లో సెలూన్ షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. గత ఏడాది సూర్యనారాయణకు కేన్సర్ వ్యాధి సోకింది. దీంతో ఆయన అనారోగ్యం పాలయ్యాడు. మానసిక పరిస్థితి కూడా సరిగ్గా లేకపోవడంతో సోమవారం ఉదయం స్టీల్‌ప్లాంట్ వెళ్లే మార్గంలో పట్టాలపై తలపెట్టి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి- దేవరాపల్లి, : పాడేరు నుంచి అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఒక బాలుడుతో పాటు ఇద్దరు యువకుల్ని సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ డి నాగేంద్ర తెలిపారు. శ్రీరాంపురం జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని సోదా చెయ్యగా, 8 కేజీలు గంజాయి పట్టుబడిందన్నారు. విశాఖ ఎంవిపి కాలనీకి చెందిన గుజ్జు విజయ శివ భార్గవరెడ్డి, గుజ్జు రామతో పాటు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కోరాపుట్ జిల్లా పాడువ మండలం దార్లపూడి గ్రామానికి చెందిన పదహారేళ్ల బాలుడు గంజాయితో దొరికారన్నారు. ద్విచక్ర వాహనంతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను చోడవరం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

జూ పార్కులో తెల్ల పులి మృతి

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలలో కుమారి పేరుగల తెల్ల పులి (19) సోమవారం మృతి చెందినట్లు జూ అధికారులు తెలిపారు. వృద్ధాప్యంతో మల్టిబుల్ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ కారణంగా మృతి చెందినట్లు జూ వైద్యులు నిర్ధారించారు. అడవిలో పులుల సగటు జీవిత కాలం 12 నుంచి 14 ఏళ్ళ అని, కుమారి జూ సంరక్షణలో ఉండటంతో 19 ఏళ్ళ వరకు జీవించిందని వైద్యులు తెలిపారు. ఈ తెల్ల పులి 2004లో జన్మించింది. 2007లో హైదరాబాద్ నెహ్రూ జంతు ప్రదర్శన శాల నుంచి వైజాగ్ జూ పార్కుకు తీసుకొచ్చారు. కుమారి వైజాగ్ జూ పార్కులో తన 16 ఏళ్ళ జీవిత కాలంలో మొత్తం 9 తెల్ల పులి పిల్లలకు జన్మనిచ్చింది. ఈ పిల్లలను జంతు మార్పిడి పద్ధతిలో ఇతర జూ లకు ఇచ్చి అనేక కొత్త జంతువులను విశాఖతీసుకొచ్చారు.

10న పాలిసెట్ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి -భీమునిపట్నం : పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఈ నెల 10వ తేదీన ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.మురళీకృష్ణ తెలిపారు. స్థానికంగా ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. 950 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు వివరించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హెచ్‌బి పెన్సిల్, బ్లూ అండ్ బ్లాక్ ఇంకు పెన్ను, ఎరేజర్, షార్పనెర్, హాల్ టికెట్, ఆధార్ లేదా ఏదైనా గుర్తింపు పత్రం వెంట తీసుకు వెళ్లాలని సూచించారు.

స్పందనకు 8 అర్జీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనకు వివిధ సమస్యలపై 8 అర్జీలు అందజేశారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి 2, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 5, రెవెన్యూ విభాగానికి సంబంధించి ఒక అర్జీ వచ్చినట్లు జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము తెలిపారు.

విద్యార్థినికి సన్మానం

ప్రజాశక్తి -తగరపువలస : టెన్త్‌లో 560 మార్కులు సాధించిన భీమిలి మండలం తాటితూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని కొంతాల గోపికశ్రీని ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు టిఎస్‌వి.ప్రసాదరావు, సత్యనారాయణ, అప్పలనాయుడు అభినందించారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి- పిఎం పాలెం: అనూష కేటరింగ్ సప్లయర్స్ అధినేత, 6వ వార్డు వైసిపి జనరల్ సెక్రటరీ పోతిన ప్రసాద్ ఆధ్వర్యాన వారి కార్యాలయం వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులకు, పాదచారులకు, వాహనదారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు.

జెవికె కిట్ల నాణ్యతపై పర్యవేక్షణ అవసరం

ప్రజాశక్తి- భీమునిపట్నం : జెవికె కిట్ల నాణ్యతపై నియమించిన క్వాలిటీ కంట్రోల్ కమిటీ సభ్యుల పర్యవేక్షణ అవసరమని రాష్ట్ర పాఠశాల విద్య కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ సూచించారు. స్థానిక కుమ్మరిపాలెం ప్రకృతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను సోమవారం ఆయన సందర్శించారు. పాఠశాలలో క్రమ పద్ధతిలో ఉంచిన పాఠ్య, నోట్ పుస్తకాలను పరిశీలించారు. జెవికె కిట్లు ఉంచే స్టాక్ పాయింట్లను, క్వాలిటీ కంట్రోల్ యూనిట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని ఎంఇఒ కె.వి.బాలామణిని ఆదేశించారు. స్టాక్ పాయింట్లకు నాణ్యత కొరవడిన జెవికె కిట్లు సరఫరా చేసినట్లు పరిశీలనలో గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. మొదటి విడతగా 36,220 పాఠ్య పుస్తకాలు వచ్చినట్లు ఎంఇఒ తెలిపారు. ఇంఛార్జి ఆర్‌జెడి బి.లింగేశ్వరరెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, మండల వనరుల కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.


పారిశుధ్య కార్మికులకు సబ్బులు అందజేస్తున్న కార్పొరేటర్ కొండబాబు

సబ్బుల పంపిణీ

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ 4వ వార్డు పరిధిలోని పారిశుధ్య కార్మికులకు వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు సోమవారం సబ్బులు, కొబ్బరి నూనె అందజేశారు. చేపలుప్పాడ వార్డు సచివాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి- తగరపువలస : చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-92 టెన్త్ బ్యాచ్‌కు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు సోమవారం భీమిలి మండలం తాళ్ళవలసలో ఒకే చోట కలుసుకున్నారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఇప్పటికే గత కొంతకాలంగా నిర్వహిస్తూ వస్తున్న పలు సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నట్లు పూర్వ విద్యార్థులు శ్రీనివాస వర్మ, అక్కరమాని చినబాబు, డి.హేమచందర్, పి.రవికుమార్, జగుపల్లి సూరిబాబు, గోవాడ సురేష్, మద్దిల సుబ్బారావు తెలిపారు.

సమస్యలపై జెడ్‌సికి వినతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : పలు సమస్యలపై జివిఎంసి మూడో వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ సోమవారం జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముకు వినతిపత్రం అందజేశారు. వార్డు పరిధిలో ఉన్న పలు సామాజిక భవనాలను ఆ ప్రాంత ప్రజల వినియోగానికి ఇవ్వాలని, ఎగువపేట చెరువులో నిల్వ ఉన్న నీటిని బయటకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని, శిథిలావస్థకు చేరుకున్న మున్సిపల్ కమిషనర్ బంగ్లా, తహశీల్దార్ చౌల్ట్రీలను కూల్చి వేసి కొత్తవి నిర్మించాలని వినతి పత్రం ద్వారా కోరారు. గంట స్తంభం వద్ద నిర్మించిన దుకాణ సముదాయం వినియోగంలో లేనందున ఆకతాయిలకు నిలయంగా మారుతోందని వివరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నాయకులు సిహెచ్.రమణ, ఎస్.జోగారావు, కొక్కిరి అప్పన్న, గండి బోయిన పోలిరాజు తదితరులు ఉన్నారు.

'అల్లూరి' పార్కును శుభ్రపరచాలని వినతి

ప్రజాశక్తి- పిఎం పాలెం : జివిఎంసి 7వ వార్డు పరిధి మధురవాడ స్వతంత్రనగర్‌లోని అల్లూరి సీతారామరాజు పార్కు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, శుభ్రం చేయించాలని కోరుతూ జోన్ టూ జోనల్ కమిషనర్ కె కనకమహాలక్ష్మికి మధురవాడ సిపిఐ నాయకులు సోమవారము స్పందనలో వినతిపత్రాన్ని అందజేశారు. పార్కులో మన్యం వీరుడు అల్లూరి విగ్రహం ఉందని కూడా చూడకుండా ఆకతాయిలు మద్యం సీసాలు, పార్కు ఆవరణలోనే నిర్మించిన ఆసుపత్రి వారు వాడేసిన ఇంజక్షన్ సీసాలను పడేస్తున్నారని వివరించారు. జీవీఎంసీ అధికారులు పరిశీలించి పరిసరాలను శుభ్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మధురవాడ కార్యదర్శి వి.సత్యనారాయణ, జిల్లా సమితి సభ్యులు ఎంఎ బేగం, నాయకులు జి.వేలంగణరావు, కె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ రోగికి ఆర్థికసాయం

ప్రజాశక్తి -గాజువాక : పెదగంట్యాడ బీసీ కాలనీలో బోన్ కేన్సర్‌తో బాధపడుతున్న సింధుజకు సాహితీ కంప్యూటర్స్ అధినేత కరణంరెడ్డి నర్సింగరావు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఏడేళ్లుగా బోన్ కేన్సర్‌తో బాధపడుతూ నెలకు మూడు సార్లు రక్తమార్పిడి చేయించుకుంటున్న విషయం తెలుసుకొని సహాయమందించారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి ప్రకాష్, వెంకటరావు, రంజిత్, వంశీ, జాగారపు శ్రీను, మనోహర్, రాజశేఖర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం చేస్తున్న కరణంరెడ్డి నర్సింగరావు


ఎల్‌పిసిలు అందిస్తున్న అధికారులు

138 మంది రైతులకు ప్లాట్లు కేటాయింపు

ప్రజాశక్తి-పద్మనాభం : ల్యాండ్ పూలింగ్‌లో భూములు కోల్పోయిన కొంత మంది రైతులకు మండలంలోని తునివలస పంచాయతీ పరిధిలో ఉన్న నర్సాపురం గ్రామంలో ప్లాట్లు కేటాయించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కె.శ్రీవల్లి ఆధ్వర్యాన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. సభలో 138 మంది రైతులకు ప్లాట్లు కేటాయించి ఎల్‌పిసిలు అందించారు. నర్సాపురానికి సంబంధించి 95, గంధవరానికి 15, రెడ్డిపల్లికి సంబంధించి 2, నేరెళ్లవలసలో 22, తునివలసకు సంబంధించి నాలుగు పట్టాలు పంపిణీచేశారు. భూమి కోల్పోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం ప్రకటించిన స్థలం కేటాయిస్తామని అధికారులు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మండల ల్యాండ్‌పూలింగ్ ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని కృష్ణాపురం గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఒ ఎం.విజయకుమార్ సోమవారం సందర్శించారు. లీవ్, తీర్మానం రిజిస్టర్లు, క్యాష్ బుక్కులు తనిఖీ చేశారు. అనంతరం కృష్ణాపురం హౌసింగ్ లే-అవుట్‌ను, రైతు భరోసా కేంద్రాన్ని, గ్రామ సచివాలయ భవనాన్ని పరిశీలించారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని పాండ్రంగి పంచాయతీలో డ్రెయినేజీ పనులను అధికారులు ప్రారంభించారు. పాండ్రంగి వీధిలో డ్రెయినేజీలు నిర్మించాలని పంచాయతీ ఒకటో వార్డు మెంబర్ మహంతి అప్పలరమణ గతంలో అధికారులకు వినతిపత్రం అందించారు. దీనిపై స్పందించిన అధికారులు పనులు చేపట్టారు. దీంతో అధికారులకు అప్పలరమణ ధన్యవాదాలు తెలిపారు.

పార్కులో క్లీన్ అండ్ గ్రీన్

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక జమ్మిచెరువు పార్కులో జెసి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన సోమవారం క్లబ్ సభ్యులు క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు. పార్కులో ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరిచారు. స్థానిక జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, జమ్మి చెరువు పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు దత్తి ఈశ్వరరావు, లక్ష్మీనారాయణ, శంకర్‌కుమార్, శ్యామ్ సుందర్, సునీల్, సంకురుభుక్త జోగారావు తదితరులు పాల్గొన్నారు.

రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలి

ప్రజాశక్తి-పెందుర్తి: రాజస్థాన్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తోందని, ఆ తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇవ్వాలని ఎపి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి అత్తిలి విమల డిమాండ్ చేశారు. ఈ మేరకు సుజాతనగర్ జంక్షన్‌లో ఎపి మహిళా సమాఖ్య ఆధ్వర్యాన కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ, మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న గ్యాస్‌ను తక్కువ ధరకు కంపెనీలకు కట్టబెట్టి, రూ.400 ఉన్న సిలిండర్ ధరను భారీగా పెంచి సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో ధరలు తగ్గిస్తామన్న బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచి పేదలు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. కార్పొరేట్ కంపెనీల ఆస్తుల పెంపకమే ప్రస్తుత పాలకవర్గాలు ఎజెండాగా మార్చుకున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య పెందుర్తి ఏరియా అధ్యక్షులు ఎన్.అరుణ, కార్యదర్శి అన్నపూర్ణ, రజని, మహిళలు పాల్గొన్నారు.



కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలుపుతున్న మహిళలు

దళితులు వివక్షకు గురి

ప్రజాశక్తి-సీతమ్మధార : రాష్ట్రంలో దళితులు ఏ హోదాలో ఉన్నా కులం కారణంగా వివక్షకు గురవుతున్నారని భీమ్‌సేన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎం.రవిసిద్ధార్థ పేర్కొన్నారు. రేసపువానిపాలెంలోని అంబేద్కర్‌భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్వయం గౌరవంతో విధి నిర్వహణలో అధికారులు అనేక అవమానాలకు గురవుతున్నారని తెలిపారు. కడప జిల్లాలో అచ్చెన్న హత్య నుంచి నిత్యం ఎక్కడో ఒక చోట వేధింపులు తప్పడం లేదన్నారు. జివిఎంసి కమిషనర్‌గా విధులు నిర్వహించిన రాజాబాబు వరకు అందరూ దీనిలో బాధితులేనని తెలిపారు. అధికారులుగా ఉన్న దళితులపై అవినీతి ఆరోపణలు చేస్తూ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో భీమ్ సేన అధ్యక్షుడు జె.ఓంకార్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు జి.శివకుమార్, సిహెచ్.శ్రీకాంత్, ప్రసాద్, కోశాధికారి ఎం.పైడిరాజు పాల్గొన్నారు.

కామెడీ జోడీకి అభినందనలు

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖ కామెడీ జోడీగా గత ఏప్రిల్ నెలలో 12 గంటల నిర్విరామ హాస్యం కార్యక్రమంలో ప్రేక్షకులు అడిగిన 126 అంశాలకు అప్పటికప్పుడు సునిశితమైన హాస్యంతో ప్రేక్షకులను అలరించిన స్టీల్ ప్లాంట్ ఉద్యోగి, లిమ్కా రికార్డ్ గ్రహీత వేముల భాస్కరాచారి, షిప్ బిల్డింగ్ సెంటర్ ఉద్యోగి, స్టాండప్ కమెడియన్ పెసల కనక దుర్గాప్రసాద్‌ను మేయర్ గొలగాని హరి వెంకటకుమారి తమ ఛాంబర్‌లో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కామెడీ జోడీ పేరుతో వీరిద్దరూ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకోవడం విశాఖనగరానికి ఎంతో గర్వకారణం అన్నారు. వీరిద్దరూ భవిష్యత్తులో మరెన్నో రికార్డుల్లో సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్య ప్రియ కామెడీ క్లబ్ వ్యవస్థాపక కార్యదర్శి ఇమంది ఈశ్వరరావు, క్రియేటివ్ కామెడీ క్లబ్ వ్యవస్థాపక కార్యదర్శి మేడా మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'చంద్రబాబు కుట్రలో విష్ణుకుమార్‌రాజు భాగస్వామి'

ప్రజాశక్తి-సీతమ్మధార : చంద్రబాబు కుట్రలో బిజెపి మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భాగస్వామి అయ్యారని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు ఆరోపించారు. ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కెకె.రాజు మాట్లాడుతూ, విష్ణుకుమార్‌రాజు ఇటీవలే ఒక మీడియాలో ఇచ్చిన ఇంటర్వ్యూలో విశాఖ పరిపాలన రాజధాని ఏర్పాటుకు వ్యతిరేకంగా మాట్లాడడం చూస్తుంటే చంద్రబాబు కుట్రలో ఆయన కూడా భాగస్వామి అయినట్లు తెలుస్తోందన్నారు. టిడిపి సీటు కోసం విశాఖపై విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. పరిపాలన రాజధానికి విశాఖ అన్ని విధాలా అనుకూలమని గతంలో మాట్లాడిన విష్ణుకుమార్‌రాజు ఇప్పుడు మాట మార్చారని విమర్శించారు. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన విష్ణు కుమార్‌రాజు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్, కార్పొరేటర్లు పద్మారెడ్డి, ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, కంటిపాము కామేశ్వరి, రెయ్యి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి -కంచరపాలెం : నేరాలను అరికట్టేందుకు నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించేందుకు సమస్యాత్మక ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని వెస్ట్ సబ్ డివిజన్ సిఐ కోన దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ మేరకు జివిఎంసి 53వ వార్డు పరిధి మర్రిపాలెం రైల్వే క్వార్టర్స్ తదితర ప్రాంతాల్లో సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాల ధ్రువపత్రాలను పరిశీలించారు. నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలను స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, వేసవి సెలవుల నేపథ్యంలో ప్రజలు స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు వెళ్లే విలువైన వస్తువులతో పాటు నగదును బ్యాంక్ లాకర్లో భద్రపరచుకోవాలని సూచించారు. సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందిస్తే ఆ ప్రాంతంలో నిఘా పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ ఎస్ఐలు కాంతారావు, ఉపేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ క్లాస్ విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి -ఆనందపురం : పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను మండలంలో లోడగలవానిపాలెం సర్పంచ్ లోడగల రాజేశ్వరిరమణ ఆధ్వర్యాన సత్కరించి, నగదు ప్రోత్సాహకాలను అందించారు. రాష్ట్ర స్థాయిలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అత్యధిక మార్కులతో రెండో ర్యాంక్ సాధించిన నమ్మి భారతి (588), గొలగాని వర్షిణి, బిసి కాలనీ, ఎస్‌సి కాలనీల్లో ఉత్తీర్ణులైన వారికి నగదుతో పాటు, పుస్తకాలను కూడా అందజేసి సత్కరించారు ఈ కార్యక్రమంలో పాండంకి అప్పారావు, వైస్ సర్పంచ్ నాగరాజు, బంక సూర్యనారాయణ, బంక కృష్ణంనాయుడు, రౌతు అప్పలరాజు, గొలగాని అప్పారావు, వెంకటరావు, చంద్రకళ, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌పిజి బాటిల్ ప్లాంట్‌లో వ్యక్తి మృతి



నష్టపరిహారం కోసం చర్చలు జరుపుతున్న నాయకులు

ప్రజాశక్తి- ములగాడ : హెచ్‌పిసిఎల్ ఎల్‌పిజి బాట్లింగ్ ప్లాంట్‌లో ఓ వ్యక్తి సోమవారం మధ్యాహ్నం మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం... శ్రీహరిపురం పవన్ పుత్రనగర్‌లో పల్లా శ్రీధర్ కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నారు. రోజూమాదిరిగానే సోమవారం 6 గంటలకు విధులకు చేరుకున్నాడు. ఎల్‌పిజి బాట్లింగ్ ప్లాంట్‌లో లోడింగ్, అన్‌లోడింగ్ సెక్షన్‌లో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా కుప్ప కూలిపోయాడు. తోటి ఉద్యోగులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు మృతిచెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు సంఘటనా స్థలానికి చేరుకొని యాజమాన్యంతో చర్చలు జరిపారు. మృతుని కుటుంబానికి రూ.14 లక్షలు, ఇంట్లో ఒకరికి లోడింగ్ అన్‌లోడింగ్ విభాగంలో ఉద్యోగం ఇస్తామని యాజమాన్య ప్రతినిధులు అంగీకరించారు. పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తన సొంత నిధులు రూ.2 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. దహన సంస్కారాలకు రూ.25 వేలును తోటి ఉద్యోగులు ఇచ్చారు. ఈ చర్చల్లో గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు అప్పలరాజు, కె.పెంటారావు, ఆర్.లక్ష్మణమూర్తి, 60వ వార్డు కార్పొరేటర్ పీవీ.సురేష్, ఎఐటియుసి నాయకులు కసిరెడ్డి సత్యనారాయణమూర్తి, సిపిఐ నాయకులు గుడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వికలాంగుల చదరంగం పోటీలు

ప్రజాశక్తి -గాజువాక : పెదగంట్యాడ వికాస్‌నగర్ ఆర్‌జిఐ స్టేడియంలో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల వికలాంగుల చదరంగం పోటీలు సోమవారం ముగిశాయి. ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గౌరవ అతిథిగా సాహితి కంప్యూటర్స్ అధినేత కరణంరెడ్డి నరసింగరావు హాజరై విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్, నగదు బహుమతులు ప్రదానం చేశారు. చెవుడు, మూగ, అంధ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచిన టీమ్‌లకు రూ.40 వేలు చొప్పున రూ.1.20 లక్షల నగదు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, ఎబిసి ట్రస్ట్ అధినేత డాక్టర్ స్వరూప్ ఆధ్వర్యాన రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 200 మంది చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. అంగవైకల్యం ప్రతిభకు ఏమాత్రం అడ్డు కాదని నిరూపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయి వికలాంగుల చెస్ విజేత నవీన్, జాతీయ కార్యదర్శి యేసు రాజు, రాహుల్, రంజిత్, వినోద్‌బాబు, వెంకట్, జలకర్ర వెంకటరమణ, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న నాగిరెడ్డి

11న వైఎస్ఆర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి- పిఎం పాలెం : పిఎం.పాలెం సమీపంలో ఉన్న ఎసిఎ - విడిసిఎ క్రికెట్ స్టేడియం ఆవరణలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఈ నెల 11వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విగ్రహావిష్కరణ అనంతరం క్రికెట్ అసోసియేషన్ ప్రముఖులను, ఇటీవల అండర్ 19 క్రికెట్ క్రీడాకారులు ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌కి ఎంపికైన వారిని ముఖ్యమంత్రి అభినందిస్తారని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ సిహెచ్.గోపినాథ్‌రెడ్డి, భీమిలి ఆర్‌డిఒ భాస్కర్‌రెడ్డి, చిన్నగదిలి తహశీల్దార్ ననపల రమణయ్య, ఎసిపి శివరామిరెడ్డి, కార్పొరేటర్ లోడగల అప్పారావు, వైసిపి నాయకులు పోతిన శ్రీనివాస్, బొట్ట అప్పలరాజు, పోతిన హనుమంతు, గాదె రోశిరెడ్డి, పోతిన యల్లాజీ, పోతిన ప్రసాద్, పిల్లా రమణబాబు, గుంటుబోయిన సంజీవ్, పోతిన మూర్తిబాబు, సింహాచలం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పిల్లా కృష్ణమూర్తిపాత్రుడు, ముందుండి రాజేశ్వరి, పిల్లా సూరిబాబు, జగుపిల్లి నరేష్, కుడితి రామారావు, బైపిల్లి ప్రసాద్, కురిటి లోహిత్ పాల్గొన్నారు.

నార్త్ సబ్ డివిజన్ ఎసిపిగా శివరామిరెడ్డి

ప్రజాశక్తి -మధురవాడ : నార్త్ సబ్ డివిజన్ ఎసిపిగా ఎం.శివరామిరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సబ్ డివిజన్ పరిధిలోని నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ముఖ్యంగా సబ్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయదారులపై నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. భూ ఆక్రమణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.

అక్రమ నిర్మాణంపై తప్పుదోవ!

ప్రజాశక్తి-వేపగుంట : వేపగుంట పరిధి కృష్ణానగర్ సర్వేనెంబర్ 119లో దేవస్థానానికి చెందిన భూమిలో అక్రమ నిర్మాణం చేపడుతుంటే దేవస్థానం భూ పరిరక్షణ అధికారులు మాత్రం ఆ నిర్మాణం 121 సర్వే నెంబర్‌లోకి వస్తోందని, దేవస్థానానికి సంబంధం లేదంటూ ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దేవస్థానం భూ పరిరక్షణ విభాగం అధికారులు పెద్ద మొత్తంలో ముడుపులందుకొని సర్వేనెంబర్ తారుమారు చేస్తూ అక్రమ నిర్మాణాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని దేవస్థానం సిబ్బంది కూడా ఆరోపించడం గమనార్హం. సర్వే నెంబరు 119లో జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని గతంలో మూడుసార్లు దేవస్థానం సిబ్బంది తొలగించారు. అదే స్థలంలో ప్రస్తుతం కట్టడం చేస్తుంటే తమకు సంబంధం లేదంటూ చేతులు దులుపుకోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ తీగల కింద, దేవస్థానం భూముల్లో ఇచ్చిన అనుమతులు నిలిపివేయాలని కోరుతున్నారు.

'ఉత్తరం'లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు వైసిపి సమన్వయకర్త కెకె.రాజు సోమవారం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు వచ్చి సమస్యలతో కూడిన వినతిపత్రాలను కెకె.రాజుకు అందించారు. వినతిపత్రాలను పరిశీలించిన కెకె.రాజు అధికారులతో మాట్లాడి కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. మరికొన్నింటికి సంబంధించి అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పరిమితికి మించి లోడుపై చర్యలు

ప్రజాశక్తి -కంచరపాలెం : పరిమితికి మించి లోడు తరలిస్తున్న వాహనాలపై చర్యలు తప్పవని కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మళ్ళ అప్పారావు హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం తాటిచెట్లపాలెం, జ్ఞానాపురం, కంచరపాలెంమెట్టు వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో కంచరపాలెం మెట్టు మీదుగా జ్ఞానాపురంవైపు రాళ్లలోడుతో పోర్టు వైపుగా వెళ్తున్న ట్రాలర్ లారీని కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు అడ్డుకున్నారు. ట్రాలర్ పరిమితికి మించిన లోడ్ ఉండటాన్ని గుర్తించి రవాణా శాఖ అధికారులకు వాహనాన్ని అప్పగించారు. వాహనానికి సరైన నంబర్ ప్లేటుకూడా లేకపోవటంతో రూ.80,900 జరిమానా విధించినట్లు సిఐ తెలిపారు. నిర్దేశించిన పరిమితికి మించి లోడును తమ లారీల్లో అనుమతించరాదని, నిబంధనలు ఉల్లంఘించి ప్రయాణిస్తే కఠినంగా వ్యవహరిస్తామని లారీల యజమానులను హెచ్చరించారు.

క్లాప్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకుంటే

15 తర్వాత నిరవధిక సమ్మె



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకరరావు

ప్రజాశక్తి- అనకాపల్లి : జివిఎంసిలో పనిచేస్తున్న క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనాలు రూ.18,500 ఇవ్వాలని కోరుతూ స్థానిక యార్డు కార్యాలయం వద్ద సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. తమ సమస్యను పరిష్కరించకుంటే ఈ నెల 15న తర్వాత సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకరరావు మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్లందరినీ ఆప్కాస్‌లో కలపాలని, పిఎఫ్, ఈఎస్ఐ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే వేతనంతోపాటు హెల్త్ అలవెన్స రూ.ఆరు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిఒ 7ని అమలు చేయాలని కోరారు. నేడు స్వచ్ఛభారత్ క్లాప్ డ్రైవర్లుగా ఉన్నవారిని థర్డ్ పార్టీ కాంట్రాక్ట్‌కు ఇచ్చి కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో క్లాప్ వాహనాలన్నీ ఒకే వ్యక్తికి కట్టబెట్టి, డ్రైవర్లకు తక్కువ వేతనం ఇవ్వడం దుర్మార్గం అన్నారు. కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్స్ యూనియన్ జోన్ అధ్యక్షులు ఏ.జె.శివకూమార్, కార్యదర్శి పి సతీష్ కుమార్, కోశాధికారి కె.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల మధ్య చెత్త వేస్తే సహించం



చెత్త వాహనాన్ని అడ్డుకుని ఆందోళన చేస్తున్న స్థానికులు

ప్రజాశక్తి- అనకాపల్లి : జనావాసాల మధ్య కొత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న కంపోస్ట్ యార్డ్ చెత్తను వేస్తే సహించేది లేదని సుబ్రమణ్య కాలనీ, దళిత బహుజన కాలనీవాసులు సోమవారం ఆందోళన చేపట్టారు. కొత్తూరు పంచాయతీలో గతంలో ఉన్న కంపోస్ట్ యార్డ్ చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ఆయా కాలనీలకు చెందిన గెడ్డలో రెండు రోజులుగా వేస్తున్నారన్నారు. . దీంతో వ్యర్థాల నుంచి వస్తున్న దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు తప్పవని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, చెత్త వేసే ప్రక్రియ ఆపకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. కార్యక్రమంలో కుమిడి వెంకటస్వామి, మురికి శ్రీను ఎస్.కె ఖాన్, గంటివాడ ప్రసాద్, కాలనీవాసులు పాల్గొన్నారు

బ్యాక్‌లాగ్ పోస్టుల

మెరిట్ జాబితా సిద్ధం

ప్రజాశక్తి -అనకాపల్లి : వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల నియామకాల ప్రొవిజనల్ మెరిట్ జాబితాలు సిద్ధం చేసినట్టు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. సదరు జాబితాను జిల్లా వెబ్‌సైట్ https://Visakhapatnam.ap.gov.inలో పొందుపరిచామన్నారు. పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు వెబ్‌సైట్ పరిశీలించి అభ్యంతరాలు ఉంటే ఈనెల 22లోగా రాతపూర్వకంగా తమ కార్యాలయంలో అందజేయాలన్నారు. గడువు దాటిన అభ్యంతరాలను స్వీకరించబడవన్నారు. మెరిట్ జాబితాలో ఉన్న అభ్యర్థుల అన్ని అర్హతలు పరిశీలించి ప్రకటించిన ఖాళీల మేరకు తుది ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ విషయంలో బయట వ్యక్తుల మోసపూరిత చర్యలకు ఎవరూ గురి కావద్దని సూచించారు.

అర్థాంతరంగా పనుల నిలుపుదలపై

ఉపాధి కూలీల ఆందోళన



పని ప్రదేశంలో ఆందోళన చేస్తున్న ఉపాధి కూలీలు

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని తిమిరాం గ్రామంలో సోమవారం అడవి చెరువులో ఉపాధి పనికి వెళ్లిన కూలీలు పనిప్రదేశంలో ఆందోళన చేపట్టారు. ఫీల్డ్ అసిస్టెంట్ సూచనల మేరకు ఆయనతో కలిసి పనికి వచ్చిన తమకు అర్థాంతరంగా పనిలేదంటే మేమేమైనా గడ్డి తిని బతకాలా అంటూ వినూత్నంగా నిరసన చేపట్టారు. కాగా అడవిచెరువును చేపల చెరువుగా మార్చేందుకు పనులు చేస్తున్నట్లు సర్పంచ్‌తోపాటు ఉపాధి సిబ్బంది ప్రకటించంతో, ఆయకట్టుకు సాగునీరు ప్రశ్నార్థకమౌతుందని రైతులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో పనులను నిలుపుదల చేశారు. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న పనిప్రదేశానికి చేరుకుని ఆయకట్టు రైతులతో మాట్లాడారు. సాగునీటి చెరువును చేపల చెరువుగా మారిస్తే ఆయకట్టు పరిస్థితి ఏంటని రైతులు తమ ఆవేదనను వెంకన్నకు వివరించారు. దీనిపై కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, గ్రామంలో ఉన్న చెరువులన్నీ కబ్జాల్లో చిక్కుకుపోవడం, ఆక్రమణలు తొలగించే పరిస్థితి లేకపోవడంతో తమను పక్క గ్రామాలకు పనులకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న ఒక్క చెరువులో పని కల్పించకపోతే తమకు పని ఎలా దొరుకుతుందని ప్రశ్నించారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో పనిచేయకుండానే ఇళ్లకు తిరుగుముఖం పట్టారు. దీనిపై వెంకన్న స్పందిస్తూ, ఉపాధి పనుల విషయంలో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. రైతులకు తెలియకుండా సాగునీటి చెరువును చేపల చెరువుగా ఎలా మారుస్తారని ప్రశ్నించారు. అన్ని చెరువుల్లోని ఆక్రమణలను తొలగిస్తే, ఉపాధి కూలీలకు సరిపడా పని దొరుకుతుందన్నారు. వెనక్కు తిప్పి పంపిన కూలీలకు మంగళవారం నుంచి వేరొక చోట పని కల్పించకపోతే మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళన తప్పదని హెచ్చరించారు. పని కల్పించలేని పరిస్థితి ఉంటే కూలీలకు సగం వేతనాన్ని, భృతిని చెల్లించాలని డిమాండ్ చేశారు.

అప్పారావు మరణం ఉద్యమాలకు తీరని లోటు

సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి

ప్రజాశక్తి - అనకాపల్లి : సీనియర్ కమ్యూనిస్టు నేత, అనకాపల్లి ఏరియా మాజీ కార్యదర్శి, సేంద్రియ వ్యవసాయ పద్ధతి అవలంభించి పలువురు రైతులకు ప్రోత్సాహం అందించిన ఆడారి అప్పారావు మరణం కార్మిక కర్షక వర్గాలకు తీరని లోటని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి అన్నారు.సోమవారం మండలంలోని వెంకుపాలెం గ్రామంలో పార్టీ నాయకులు వైఎన్ భద్రం అధ్యక్షతన అప్పారావు సంస్మరణ సభలో మాట్లాడారు. మలేషియా నుండి విశాఖకు వలస వచ్చిన అప్పారావు కుటుంబం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రారంభ దశలోనే కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేశారన్నారు. కార్మిక సమస్యల పట్ల స్పందించి వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేసేవారిని గుర్తు చేశారు.ఉద్యోగం విరమించి తన సొంత గ్రామం వెంకుపాలెంలో సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. శాస్త్రవేత్తలు సైతం ముగ్ధులై అనేక ప్రశంసలు బహుమతులతో సత్కరించారన్నారు. వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులకు తన ఇంటిలోనే వసతి కల్పించి సేంద్రియ పద్ధతిలో మెలకువలను నేర్పించేవారన్నారు. కార్యక్రమంలో సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు, చెల్లూరు నాగరాజు, రాజాన దొరబాబు, రైతు సంఘం నాయకులు గురుబాబు, అప్పలరాజు, తాకాశి వెంకటేశ్వరరావు, శ్రీరామదాసు అబ్బులు, కర్ణం మాణిక్యాలరావు, కె.వి.రమణ, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

అందరూ బాగుండాలన్నదే జగన్ ఆకాంక్ష



గడపగడపలో వృద్ధులతో మాట్లాడుతున్న బూడి

ప్రజాశక్తి -దేవరాపల్లి : రాష్ట్రంలో అందరూ బాగుండాలన్నదే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. సోమవారం మండలంలోని వేచలం పంచాయతీ వేచలం, రెడ్ల కల్లాలు, బోడబోళ్ల కల్లాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్, రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నివాళు లర్పించారు. గ్రామంలో పర్యటించి సంక్షేమ పథకాల అమలుపై ఆరాతోపాటు సమస్యలను అడగి తెలుసుకున్నారు. గ్రామం పరిధిలో సమస్యల పరిష్కారానికి రూ.20లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వైసిపి మండల అధ్యక్షులు బూరె బాబురావు, ఎంపిఇఒ సుబ్బలక్ష్మి, ఎంఇఒ సిహెచ్ రవీంద్రబాబు, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి శరారి నాయుడు, ఎం. అలమండ, కొత్తపెంట సర్పంచులు దాడి జగన్, రొంగలి నీలిమ పాల్గొన్నారు.

సమస్యలపై పిఆర్ ఉద్యోగుల వినతి

దేవరాపల్లి : పంచాయతీరాజ్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎపి పిఆర్ అసోసియేషన్ సంఘ సభ్యులు సోమవారం మండలంలోని తారువ ఉప ముఖ్య మంత్రి క్యాంప్ కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంజిఎన్ఆర్ఈజీఎస్, ఎస్‌డిఎఫ్ పనులపై విజిలెన్స్ నివేదికలు నిలిపివేయాలని జెఎసి ఛైర్మన్ వివి. మురళీకృష్ణనాయుడు మంత్రిని కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు అధ్యక్షులు అప్పారావు, బి.రత్నప్రసాద్ కార్య నిర్వాహక కార్యదర్శి రాంబాబు పాల్గొన్నారు.

పాలీసెట్‌కు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి- అనకాపల్లి : పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(పాలిసెట్) 2023 ఈనెల 10న జరుగుతుందని అనకాపల్లి జిల్లా పాలిసెట్ కోఆర్డినేటర్ ఐవిఎస్ఎస్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామన్నారు. ఈమేరకు అనకాపల్లి డివిజన్‌లో 16 కేంద్రాలు, నర్సీపట్నంలో 11 కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. మొత్తం 9,324 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్షకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. పరీక్ష కేంద్రానికి ఉదయం 9.30గంటలకు అంటే అరగంట ముందుగా చేరుకోవాలని, హాల్ టికెట్ హెచ్‌బి పెన్సిల్, ఎరేజర్, బ్లూబాల్ పాయింట్ పెన్ మాత్రమే తెచ్చుకోవాలన్నారు. వారికి కేటాయించిన కేంద్రాల్లోనే పరీక్ష రాయాలని, మొబైల్ ఫోన్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించేది లేదన్నారు. సూచనలను విద్యార్థులు తప్పనిసరిగా పాటించాలన్నారు.

మహాలక్ష్మికి యాదవ సంఘం అభినందన



మహాలక్ష్మిని అభినందిస్తున్న యాదవ సంఘం నేతలు

ప్రజాశక్తి- అనకాపల్లి : 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో తుమ్మపాల గ్రామానికి చెందిన ఎంపిటిసిసభ్యులు, అనకాపల్లి మండల సంక్షేమ సంఘం అధ్యక్షులు పంచదార్ల కన్నారావు కుమార్తె మహాలక్ష్మి 585 మార్కులు సాధించడం పట్ల జిల్లా యాదవ సంక్షేమ సంఘం సోమవారం ఘనంగా సత్కరించింది. తుమ్మపాల గ్రామంలో ఆమె స్వగృహంలో జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణీకాన సాయినాథరావు (బాబూరావు) యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సబ్బి శ్రీనివాసరావు,కరక సోము నాయుడు, జిల్లా గౌరవ అధ్యక్షులు భర్నికాన నరసింహ మూర్తి ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంచదార్ల సూరిబాబు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంధం వెంకటరమణ,జిల్లా ఉపాధ్యక్షులు వియ్యపు సింహాచలం,జిల్లా యాదవ సంఘం నాయకులు మువ్వల రాము తదితరులు పాల్గొని మరెన్నో ఉన్నతచదువులు చదివి తల్లితండ్రులు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆశీర్వదించారు.

సాక్షరభారత్ కో-ఆర్డినేటర్లను

తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎఐటియుసి నేత లక్ష్మణ

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా సాక్షర భారత్‌లో గ్రామ సమన్వయకర్తలుగా పనిచేస్తూ, తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ, ఆంధ్రప్రదేశ్ సాక్షర భారత్ గ్రామ సమన్వయ సంఘం జిల్లా అధ్యక్షులు సకలా నాగేశ్వరారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ 2018 జూన్‌లో సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్, గ్రామీణ కోఆర్డినేటర్లను తొలగించిన అప్పటి ప్రభుత్వం, వారికి రావాల్సిన 9నెలలు జీతాలు నేటికీ చెల్లించలేదన్నారు. అధికారంలో వచ్చిన వెంటనే అందరికి ఉద్యోగాలిస్తామని నమ్మబలికిన జగన్, నాలుగేళ్లవుతున్నా ఎటువంటి ఆదుకునే చర్యలు చేపట్టలేదన్నారు. 2021లో స్వచ్ఛభారత్‌లో ఉద్యోగాలిస్తామని మెమో ఇచ్చినా తర్వాత పత్తా లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీరికి న్యాయం చేయకుంటే, ఎఐటియుసి ఆధ్వర్యాన ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి అనకాపల్లి రామలింగం, జంపా ఈశ్వరరావు, ఆడారి ప్రసాద్, సి.హెచ్.వరలక్ష్మి పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం



స్పందనలో అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రవిసుభాష్

ప్రజాశక్తి- అనకాపల్లి : స్పందనలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రవి పటాన్‌శెట్టి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ స్పందనలో వివిధ సమస్యలకు చెందిన 271 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పందన అర్జీల పరిష్కారానికి ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, సమీక్షిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జెసి ఎం జాహ్నవి, డిఆర్‌ఒ వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ల పునరుద్ధరణకు వినతి



కలెక్టర్‌కు విన్నవించేందుకు వచ్చిన వృద్ధ మహిళలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : రెండేళ్ల క్రితం నిలుపుదల చేసిన పింఛన్లను పునరుద్ధరించాలని బుచ్చయ్యపేట మండలం దిబిడి గ్రామానికి చెందిన వయో వృద్ధులు గొంప దేముడమ్మ, పిన్నపోలు చిలకమ్మ కోరుతున్నారు. ఇద్దరికీ భర్తలు చనిపోవడంతోపాటు, దాదాపు తొమ్మిది పదుల వయస్సు న్నప్పటికీ, ఇద్దరికీ ఒకే రేషన్ కార్డు ఉందన్న కారణంగా నిలుపుదల చేసిన పింఛనును నేటికీ అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పునరుద్ధరించలేదని వాపోతున్నారు. తమ పింఛను పునరుద్ధరించాలని కోరుతూ, కలెక్టరేట్ స్పందనకు వచ్చి, జెసి జాహ్నవికి వినతిపత్రం అందించారు.

మోదమ్మ ఆలయం చెంత

క్వారీకి అనుమతులివ్వొద్దు

ప్రజాశక్తి -అనకాపల్లి : మండలంలోని మార్టూరు గ్రామంలో సర్వేనెంబర్ ఒకటిలో మోదకొండమ్మ ఆలయం చెంత క్వారీకి అనుమతులు మంజూరు చేయొద్దని సోమవారం స్పందనలో గ్రామస్తుడు కరణం శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. ఇటీవల అదే సర్వేనెంబర్‌లో 18 క్వారీలకు ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందన్నారు. మంజూరైన క్వారీల్లో స్థానికులకు 75 శాతం ఉపాధి కల్పించాలని కోరారు. ఆలయ నిర్మాణ సమయంలో తొలగించిన గ్రావెల్‌తో కూడిన రాయి ఏమైందో దానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం విచారణ చేపట్టాలని కోరారు.

కొర్రీలతో మ్యుటేషన్‌కు మోకాలడ్డు

ప్రజాశక్తి-కె.కోటపాడు : రాష్ట్రవ్యాప్తంగా ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన ఆటోమ్యుటేషన్ ప్రక్రియ రెవెన్యూ అధికారులు నీరు గారుస్తున్నారని, దీంతో భూములు కొనుగోలు చేసుకున్న రైతులు పాసుపుస్తకాలు పొందలేక అనేక అవస్థలు పడుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి గొర్లె దేముడు బాబు ఆరోపించారు. కలెక్టరేట్ స్పందనలో డిఆర్‌ఒ వెంకటరమణకు ఫిర్యాదు చేశారు. భూములు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వెంటనే కొనుగోలుదారుల ఖాతాకు సంబంధిత సర్వే నంబర్లు ఆటోమేటిక్‌గా మార్పు జరిగాల్సి ఉన్నా, స్థానిక రెవెన్యూ అధికారుల అవినీతి కారణంగా లేనిపోని కొర్రీలు వేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. దీంతో ప్రభుత్వ పథకాల లబ్ధికి రైతులు దూరమౌతున్నారని వివరించారు.

కలెక్టరేట్ వద్ద రెడ్‌క్రాస్ చలివేంద్రం

ప్రజాశక్తి-అనకాపల్లి : రెడ్‌క్రాస్ డే పురస్కరించుకొని కలెక్టరేట్ ఆవరణలో సోమవారం రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ చలివేంద్రాన్ని సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి రామ్మూర్తి ప్రారంభించారు. డిఆర్‌ఓ పి.వెంకటరమణ,వైస్ చైర్మన్ డాక్టర్ హిమజ, స్టేట్ కమిటీ నెంబర్ విరణ్, కమిటీ సభ్యులు వెంకట రమణ, కోఆర్డినేటర్ ఎస్. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ట్రూఅప్ ఛార్జీల పేరుతో

దొడ్డిదారిన విద్యుత్ భారం



మాట్లాడుతున్న టిడిపి నేత నాగ జగదీష్

ప్రజాశక్తి-.అనకాపల్లి :నాలుగేళ్లలో తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి, వినియోగదారులపై రూ.12వేల కోట్లు భారం వేసిన సిఎం జగన్, ఇపుడు ట్రూఅప్ ఛార్జీల పేరుతో దొడ్డిదారిన నడ్డివిరిచే చర్యలు చేపట్టడం దుర్మార్గమని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు మండిపడ్డారు. ఆదివారం టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ, చంద్రబాబు పాలనలో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచలేదని,విద్యుత్ కోతలు లేకుండా 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత ఛార్జీల వడ్డనకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోని విద్యుత్ బకాయిలే కారణమని జగన్ రెడ్డి ప్రభుత్వం బుకాయించడం పూర్తిగా అబద్ధమన్నారు. టిడిపి హయాంలో సౌర, పవన విద్యుత్‌ను యూనిట్ రూ.2.50 నుంచి రూ.4.84లోపే ఉత్పత్తి సంస్థలు పంపిణీ చేసేవని, జగన్ రెడ్డి కుటుంబీకులు అదానీతో కలిసి సోలార్, విండ్ కంపెనీలు స్థాపించడం కోసం ఉన్న వాటిని నీరు గార్చారన్నారు. విద్యుత్ సంక్షోభానికి వైసిపి చేతివాటం, చేతకానితనమే కారణమని, దాన్ని సాకుగా చూపి ఇపుడు ట్రూఅప్ ఛార్జీలపేరుతో భారం వేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు నడిపల్లి గణేష్, జిల్లా పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్, జిల్లా టిఎన్టియుసి ఉపాధ్యక్షులు డివి అప్పారావు, 83వ వార్డు కార్యదర్శి మల్ల శివన్నారాయణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయుల వినతి



డిఆర్‌ఓకు వినతి పత్రం ఇస్తున్న అమరావతి జెఎసి నేతలు

ప్రజాశక్తి -అనకాపల్లి : ఎపి జెఎసి అమరావతి పిలుపుమేరకు మూడవ దశ ఉద్యమంలో భాగంగా లో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, అనకాపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకట రమణకు ఎపిజెఎసి అమరావతి నాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ విధానాల వలన ఉపాధ్యాయులు కన్నీరు పెట్టుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజాన్ని ఉన్నత స్థానంలో పెట్టే గురువులను రక్షించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి మినహాయించి వారిని కేవలం బోధనకే పరిమితం చేయాలని కోరారు. చిన్నచిన్న తప్పిదాలకు సస్పెండ్లు చేసి షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని ప్రశ్నించారు. ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపిజెఎసి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు సింగంపల్లి వాసు, ఎపి ఆర్ఎస్ఎ సిటీ అధ్యక్షు అర్. నరసింహమూర్తి, చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళి పాల్గొన్నారు.

రైతుసంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక



జిల్లా రైతు సంఘంలో ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి జిల్లా రైతు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం సిపిఐ కార్యాలయంలో జరిగింది. అధ్యక్షుడిగా గుళ్ళ రాజ మాణిక్యం, ప్రధాన కార్యదర్శిగా రెడ్డిపల్లి అప్పలరాజును ఎన్నుకున్నారు.సమావేశానికి అధ్యక్షత వహించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ మాట్లాడుతూ, జిల్లాలో మూతపడిపోయిన సుగర్ ఫ్యాక్టరీలను సిఎం జగన్ ఇచ్చిన హామీమేరకు వెంటనే తెరవాలన్నారు. లేనిపక్షంలో కమ్యూనిస్టు పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి కలెక్టరేట్‌ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో రాజాన దొరబాబు, వ్యాచలపు కాసుబాబు,గురు బాబు, మాకిరెడ్డి రామానాయుడు, కోరిబిల్లి శంకరరావు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల పఠనాశక్తి పెంచడమే లక్ష్యం



విద్యార్థులకు మాడ్యుల్స్ ఇస్తున్న ఎంఇఒ

ప్రజాశక్తి-.సబ్బవరం : విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచడానికి 'వేసవి సెలవుల్లో మేము చదవడాన్ని ఇష్టపడతాం' అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఎంఇఒ ఎస్. అప్పలరాజు తెలిపారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ మే 1 నుంచి జూన్ 10 వరకు మండలంలోని అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులు, అధికారులుకార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. పాఠశాలలోని విద్యార్థులను బృందాలుగా విభజించి, వారిని ఉపాధ్యాయులు దత్తత తీసుకొని, వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసి, రోజువారీగా కథలను పోస్ట్ చేస్తున్నారని, ఆ కథలు చదివాక విద్యార్థుల అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో 3,4,5 తరగతుల విద్యార్థులకు 'సెలవుల్లో సరదాగా సమ్మర్ క్యాంప్ 2023' మాడ్యుల్‌ను కూడా అందజేసినట్లు తెలిపారు.

పోలమాంబను దర్శించుకున్న సిఐలు

ప్రజాశక్తి -అనకాపల్లి : స్థానిక ఆర్‌టిసికాంప్లెక్స్ సమీపంలోని పోలమాంబ జాతర సందర్భంగా పట్టణ సిఐ డి మోహనరావు, రూరల్ సిఐ రవికుమార్ సోమ వారం అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు దుశ్శాలువాతో సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు నిమ్మకాయల నరసింహమూర్తి ఉన్నారు.

వైభవంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు



వేడుకలలో పాల్గొన్న బర్మా బౌద్ధ భిక్షువు భాంతేజీ

ప్రజాశక్తి -అనకాపల్లి : ప్రముఖ ఆధ్యాత్మిక బౌద్ధ క్షేత్రం శంకరం బొజ్జన్నకొండ వద్ద సోమవారం బుద్దిస్ట్ సొసైటి ఇండియా, బౌద్ధ సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో బుద్ధ పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మయన్మార్‌కు చెందిన ప్రముఖ బౌద్ధ భిక్షువు ఆయిపాల్ మహాథేరో భాంతేజీ పాల్గొని బుద్ధ పూజ, ధమ్మ దీక్ష, ధమ్మ సందేశం ద్వారా ప్రవచనాలను వివరించారు. గౌతమ బుద్ధుడు పరివ్రాజం, సిద్ధార్థుడు బుద్ధునిగా పరివర్తన చెందటం, బుద్ధుని మహా నిర్యాణం అన్నీ వైశాఖి పూర్ణిమ రోజునే జరగడంతో ప్రపంచవ్యాప్తంగా బుద్ధ పూర్ణిమను జరుపుకుంటారన్నారు. ప్రపంచ శాంతికి బుద్ధుని శాంతి మార్గమే శరణ్యమన్నారు. కార్యక్రమంలోసిద్దార్థ సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్లా నాగభూషణం, బుద్దిస్ట్ సొసైటీ ఇండియా అనకాపల్లి అధ్యక్షులు నేలపూడి బాలరాజు, ఉపాధ్యక్షులు పల్లా బాబ్జి, బౌద్ధ సంఘాల సమాఖ్య కార్యదర్శి బోరవెణుగోపాల్ గౌతమ్, బుద్దిస్ట్ సొసైటీ సభ్యులు మల్లారపు లోవ చంద్, కాసారపు సత్యనారాయణ, బండి అప్పారావు, బోను అప్పారావు, గుడాల అచ్యుత రామారావు పాల్గొన్నారు.

మినీ వాటర్ ట్యాంకు ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : పట్టణంలోని కర్రి పెద్దయ్య వీధిలో మినీ వాటర్ ట్యాంక్‌ను సోమవారం కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ప్రారంభించారు. ఎన్నికల సమయంలో స్థానికుల నుంచి వచ్చిన వినతుల నేపథ్యంలో అందరి సహాయ సహకారాలతో నీటి పథకాన్ని నిర్మించి తాగునీటి కష్టాలుతీరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో కర్రి శివన్నారాయణ, భీసెట్టి కృష్ణ అప్పారావు, కర్రి గణేష్, బొడ్డేడ శంకరరావు, పెతకంశెట్టి శ్రీను, కర్రి అప్పాజీ, మద్దాల పైడ్రాజు, నోముల లక్ష్మణరావు, పీలా రాజేష్, విల్లూరి సాయి, విల్లూరి చిన్న పాల్గొన్నారు.

రైతులకు బీమా పరిహారం పంపిణీ

ప్రజాశక్తి- చోడవరం : లక్కవరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన సహకార సంఘం రైతులకు జనరల్ ఇన్సూరెన్స్ ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచ్ మరియు సహకార సిబ్బంది సోమవారం రైతులకు అందజేశారు. ఒక్కొక్కరికి 15000 రూపాయలు చొప్పున మృతి చెందిన రైతులు సి సి, బండారు దేవుడమ్మ, రమరెడ్డి అప్పలనాయుడు, లక్కవరపు పెంటయ్య, వ్యాపాడ లక్ష్మణరావు, తదితర రైతు కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ బి శ్రీనివాసరాజు, డైరెక్టర్ కె రాము, కే ఆదినారాయణ పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ మహేష్‌కు నివాళి

ప్రజాశక్తి -వడ్డాది : అమ్మ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం వడ్డాది హైస్కూల్ గ్రౌండ్‌లో ఇటీవల ఢిల్లీలో వీర మరణం పొందిన జవాను మహంతి మహేష్‌కు సుమారు 650 మంది చిన్నారులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అమ్మ హెల్పింగ్ హార్ట్స్ సభ్యులు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా డిఫెన్స్ ఉద్యోగార్థుల కోసం ఏదోకటి చెయ్యాలని మహేష్ నిరంతరం తపించేవారన్నారు. కార్య క్రమంలో గ్రామపెద్దలు, మహేష్ కుటుంబసభ్యులు, అమ్మ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మహేష్‌కు నివాళులర్పిస్తున్న స్థానికులు, తోటి మిత్రులు

టెన్త్ విద్యార్థులకు ఘన సత్కారం



ప్రతిభ చాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-నక్కపల్లి: చదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని హెచ్ఎం కోడి శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులతో అభినందన కార్యక్రమం నిర్వహించారు. పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులను పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కోడి శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతిభ, తెలివి తేటలను సద్వినియోగం చేసుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గొలుగొండలో సత్కరిస్తున్న టిడిపి నాయకులు

నక్కపల్లి: మండలంలోని డొంకాడ గ్రామానికి చెందిన నార్ని రామకృష్ణ తనయుడు వెంకట దుర్గ పది పరీక్షా ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచాడు. గొడిచెర్ల హైస్కూల్లో పదో తరగతి పరీక్షల్లో 600కు గాను 584 మార్కులు సాధించాడు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో సీతారామరాజు, ఎంపీపీ రత్నం, ఉపాధ్యక్షులు వీసం నానాజీ, డొంకాడ గ్రామ సర్పంచ్ కొండలరావు, స్కూల్ కమిటీ చైర్మన్ రాజు, ఏపీఓ ఈశ్వరరావు వెంకట దుర్గను అభినందించి సత్కరించారు.

గొలుగొండ: చోద్యం జెడ్పీ హైస్కూల్ 10వ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం సాధించిన పాడిశెట్టి దుర్గాప్రసాద్‌ను లింగంపేట టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. లింగంపేటకు చెందిన దుర్గాప్రసాద్ పదవ తరగతి పరీక్షల్లో 549 మార్కులతో మొదటి స్థానంలో నిలిచాడు. ఈ కార్యక్రమంలో రమణ, శ్రీకాంత్, ననర్సింగరావు, తాతాజీ పాల్గొన్నారు.

రోలుగుంట: హెడ్ కానిస్టేబుల్ సురేష్ కుమార్తె సౌమ్య ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 522 మార్కులు సాధించడంతో కొత్తకోట సిఐ సయ్యద్ ఇలియాజ్ మహమ్మద్, రోలుగుంట ఎస్సై నాగకార్తీక్‌లు ఆమెను అభినందించి బహుమతులు అందజేశారు.



రోలుగుంటలో సత్కారం చేస్తున్న సిఐ

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

నర్సీపట్నం రూరల్: టెన్త్ ఫలితాల్లో స్థానిక శ్రీ చైతన్య స్కూల్ బ్రాంచ్ నుండి లాలం హేమంత్ కుమార్ 591 మార్కులతో మండలంలోనే అత్యధిక మార్కులు సాధించారని ప్రిన్సిపల్ చిటికెల శ్రీను, డీన్ వానపల్లి నాగేశ్వరరావు, గాజువాక రీజినల్ ఇంచార్జ్ ఎం.రమణ తెలిపారు. వీరికి పాఠశాలలో సోమవారం అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ స్కూల్‌లో ఎస్.వేదశ్రీ (589 మార్కులు), డీ.టీ.వీ.ఆదిత్య (589 మార్కులు) సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. 22 మంది విద్యార్థులు 580 కంటే ఎక్కువ మార్కులు సాధించగా 54 మంది విద్యార్థులు 570 కంటే ఎక్కువ మార్కులు సాధించారు. 107 మంది విద్యార్థులు 560 పైబడి మార్కులు సాధించారు ఉపాధ్యాయేతర బృందాన్ని ఉత్తర ఆంధ్ర జోన్ ఏ.జీ.ఎం ఎం.వి సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఎకడమిక్ కోఆర్డినేటర్ లెంక రాజేష్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ రమణ, ప్రైమరీ ఇంచార్జ్ మైథిలి, క్యాంపస్ ఇంచార్జ్ పాండురంగ నాయుడు పాల్గొన్నారు.



నర్సీపట్నంలో అభినందిస్తున్న ప్రిన్సిపల్

హాకీలో మరింతగా రాణించాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:
బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ క్రీడాకారులు మరింతగా రాణించి ఉన్నత స్థానానికి ఎదగాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఉమ్మడి జిల్లా డిఎస్‌డిఓ నగిరెడ్డి సూర్యారావు, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం ఆకాంక్షించారు. బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ క్రీడాకారులు తిరుపతిలో ఈ నెల 1 నుండి 5 వరకు జరిగిన ఏపీ సీఎం కప్ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలో ఉమ్మడి విశాఖ జిల్లా బాలురు విభాగంలో ద్వితీయ స్థానం, బాలికల విభాగంలో తృతీయ స్థానం సాధించిన సందర్భంగా గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యారావు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడాకారులకు మంచి తర్ఫీదును ఇచ్చిన కోచ్ రాంబాబును అభినందించారు. నక్కపల్లి లో బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ఏర్పాటు చేసిన హాకీ క్లబ్ ఫౌండర్ సూరిబాబు, ప్రధాన కార్యదర్శి తాతాజీ లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పద్మ, పిడి కుందూరు రాజు, క్లబ్ అధ్యక్షులు చిన్న అప్పారావు, రామచంద్రరావు, నానాజీ, ప్రసాద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎస్‌డిఓ సూర్యారావు

రోడ్డు మరమ్మతు పనులు

ప్రజాశక్తి -కోటవురట్ల: ఇటీవల రూ.5.40 కోట్లతో చేపట్టిన నర్సీపట్నం- పోలవరం రోడ్డు పనులు కొన్ని చోట్ల దెబ్బతినడంతో ఆయా ప్రాంతాలలో పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్‌బి జెఈ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల చేపట్టిన బీటీ రోడ్డు పనులు కొన్నిచోట్ల లూజ్ సాయిల్ కారణంగా సక్రమంగా లేకపోవడంతో గ్యారంటీ పిరియడ్‌లో ఆయా ప్రాంతాలలో గుత్తే దారులతో పనులు చేస్తున్నట్లు తెలిపారు.



పొక్లయినర్‌తో చేపడుతున్న పనులు

నాడు - నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-రావికమతం:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రవేశపెట్టిన నాడు నేడు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతం చేయాలని తట్టబద్ధ ఎంపీటీసీ పిల్లా శేషుబాబు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ శేషుబాబు మాట్లాడుతూ, బూరుగుపాలెం పాఠశాలలో గతంలో ఎన్నడు లేని విధంగా మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింహులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు..



పనులు పరిశీలిస్తున్న శేషుబాబు



వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

రోడ్డు విస్తరణ చేయాలి

ప్రజాశక్తి-నర్సీపట్నంరూరల్: నర్సీపట్నం శ్రీవెంకటేశ్వరస్వామి గుడి నుంచి తురకబడి మీదుగా కొత్తవీధి రోడ్డు 40 అడుగుల నుండి 30 అడుగులకు రోడ్డు విస్తరణ చేయాలంటూ స్థానికులు సోమవారం మున్సిపల్ కమిషనర్ కనకారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇక్కడ రోడ్డు విస్తరణతో 5, 6, 8, 9 వార్డు ప్రజలు తీవ్రంగా నష్ట పోతామన్నారు. 40 అడుగుల రోడ్డు విస్తరణ చేపడితే తాము నివసించడానికి కనీసం ఇళ్లు ఉండకుండా పోతాయన్నారు. పలు షాపులు నేలమట్టం అవుతాయన్నారు. రోడ్డు విస్తరణ 40 అడుగుల నుండి 30 అడుగులకు మాత్రమే చేపట్టాలని కోరారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: స్థానిక ఐదు రోడ్ల జంక్షన్ వద్ద మెయిన్ హైస్కూల్‌లో గత 20 సంవత్సరాలు క్రితం 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిపిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడిన భారతి, జేసుదాస్‌లను ఘనంగా సన్మానించారు. ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు పెద్దిరెడ్డి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-రావికమతం: ఏపీ మోడల్ స్కూల్ మరుపాక పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కే. సత్య సునీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన లేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 5వ తరగతి పూర్తి చేసుకుని 20 23 -24 ఏడాదికి సంబంధించి 6వ తరగతిలో ప్రవేశంకు ఈనెల 9 నుంచి 25వ తేదీ వరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేసిన ధ్రువపత్రాలను మరుపాక కార్యాలయానికి అందజేయాలని తెలిపారు.జూన్ 11న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75, బీసీ, ఓసి విద్యార్థులు 150 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.



జరుగుతున్న రోడ్డు పనులు

రూ.75 లక్షలతో రోడ్డు పనులు

ప్రజాశక్తి-కోటవురట్ల: మండలంలో ఆక్సాహెబ్ పేట నుండి యాసాడపాలెం వెళ్లే రోడ్డు కు రూ.75 లక్షలతో పనులు చేపడుతున్నట్లు పిఆర్ జెఈ వర్మ తెలిపారు. 200 మీటర్ల రిటైనింగ్ వాల్ తో పాటు కల్వర్టు నిర్మాణం చేపట్టిన అనంతరం బీటీ రోడ్డు పనులు చేపడతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 1.20 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంతో ఆ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



బురదగా ఉన్న రోడ్డు

బురదమయంగా జాతీయ రహదారి

ప్రజాశక్తి-గొలుగొండ: రాజమండ్రి వరకు కొత్తగా ఏర్పాటు చేస్తున్న జాతీయ రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో ఏఎల్ పురం సమీపంలో బురదమయంగా తయారైంది. ఈ రహదారిపై ప్రస్తుతం మట్టి, గ్రావెల్ వేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుపై నీరు నిలిచి పోవడంతో వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎఎల్‌పురం నుంచి శరభన్నపాలెం వెళ్లే మార్గంలో కొత్తగా నిర్మాణం అవుతున్న జాతీయ రహదారి ప్రమాదభరితంగా ఉంది. వర్షాలకు రోడ్డంతా జారడంతో ద్విచక్ర వాహనాలని స్కిడ్ అవుతున్నాయి. కొన్నిచోట్ల నీరు నిలిచి బురదమయంగా ఉండడంతో ద్విచక్ర వాహనాలు నడిపించుకుని వెళ్లవలసిన దుస్థితి నెలకొంది. ఈ మార్గంలో కొయ్యూరు నుంచి ఏ ఎల్ పురం నుంచి పలువురు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు చింతపల్లి, జికేవీధి మండలాలకు నిత్యం వందలాది మంది ద్విచక్రవాహనాలపై ప్రయాణాలు చేస్తుంటారు. ఇటీవల కురిసిన వర్షాలకు పలు ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డుపై పడిపోయి గాయాల పాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు సురక్షిత ప్రయాణాలకు ఏర్పాట్లు చేయాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

ఉక్కబోతతో అవస్థలు

ప్రజాశక్తి -కోటవురట్ల: వాతావరణంలో మార్పు కారణంగా సోమవారం ఎండ తీవ్రతతో పాటు ఉక్కపోతతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రధానంగా ఉపాధి కూలీలు, రైతులు, ప్రయాణికులతో పాటు, కార్యాలయంలో సిబ్బంది, ఉద్యోగులు వేడి గాలులకు అల్లాడి పోయారు. సోమవారం 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది.



మ్యాప్‌ను పరిశీలిస్తున్న నాగరాజు, మోహన్

కుముందానుపేటలో జోరుగా రీ సర్వే

ప్రజాశక్తి -వడ్డాది : బుచ్చయ్యపేట మండలం కుముందానుపేట గ్రామంలో సోమవారం భూముల రీ సర్వే చేపట్టారు. ఇటీవల కాలంలో డ్రోన్ సర్వే చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా విఆర్ఒ నాగరాజు, సర్వేయర్ మోహన్‌లు డ్రోన్ మ్యాప్ ఆధారంగా క్షేత్ర స్థాయిలో భూములను పరిశీలించారు. భూముల వివరాలను నేరుగా రైతులను అడిగి తెలుసుకున్నారు. మ్యాప్ ఆధారంగా క్షేత్ర స్థాయిలో భూములను గుర్తించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పాండురంగారావు మృతి

ప్రజాశక్తి- అనకాపల్లి : పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ పాండురంగారావు ఆదివారం రాత్రి గుండెపోటుతో మతి చెందారు. స్థానిక బారువారి వీధిలో ఆసుపత్రిని నిర్వహిస్తూ ఎంతోమంది పేదవారికి వైద్య సహాయం అందించారు. ఆయన పార్థివ దేహానికి అనకాపల్లి డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులతో పాటు మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ విల్లూరి పైడారావు, డాక్టర్ బెనర్జీ, బొడ్డేడ పోలారావు, డాక్టర్ శేషు కుమార్, డాక్టర్ కె.వి అప్పారావు డిడి నాయుడు తదితరులు నివాళులు అర్పించారు.



ఘనంగా మేడే క్రీడా, సాంస్కృతిక సంబరాలు



మాట్లాడుతున్న నర్సింగరావు

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మేడే వారోత్సవాల్లో భాగంగా తలపెట్టిన క్రీడా, సాంస్కృతిక సంబరాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాకారుల ప్రదర్శనలు చైతన్యం నింపాయి.

ప్రజాశక్తి- మునగపాక రూరల్: అల్లూరి, సుందరయ్య, ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని గవర్ల అనకాపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన మేడే క్రీడా, సాంస్కృతిక ఉత్సవాల ముగింపుసభలో ముందుగా అల్లూరి, సుందరయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు, పుచ్చలపల్లి సుందరయ్య జీవితాలు నేటితరానికి ఆదర్శనీయమన్నారు..75 ఏళ్ల స్వాతంత్ర్య భారతావనిలో ప్రజల ఆదాయాలతో నిర్మితమైన ప్రభుత్వరంగ నవరత్న సంస్థ విశాఖ స్టీల్‌ప్లాంటును రక్షించుకోవడం తక్షణ కర్తవ్యంగా అందరూ భావించాలన్నారు. ఎనిమిది గంటల పని దినం కోసం నాడు జరిపిన మేడే పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని, ప్రజాకంటక పాలన సాగిస్తున్న మోడీ పాలనపై మరో స్వాతంత్ర పోరాటానికి ప్రజలు సన్నద్ధం కావాలన్నారు.
మేడే క్రీడా, సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా వారం రోజులుగా తోటాడ, గవర్ల అనకాపల్లి తదితర గ్రామాల్లో వివిధ పోటీలను నిర్వహించిన నిర్వాహకులను, పాల్గొన్న పిల్లలను, తల్లిదండ్రులను అభినందించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. క్రీడా ఉత్సవాల ముగింపులో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక, సాంఘిక, భరతనాట్య ప్రదర్శనలు ఆకట్టుకొని, అలరింపచేశాయి. సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యూనియన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు రుక్తల శంకర్రావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు పి మాణిక్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాండ్రేగుల రాము, తోటాడ, గవర్ల అనకాపల్లి గ్రామ పెద్దలు దొడ్డి కోటేశ్వరరావు, కొయిలాడ వెంకట్, షేక్ ఇస్మాయిల్, పొలమరశెట్టి కుమారస్వామి, చిన్నారావు, దాడి రమణబాబు, బొడ్డేడ రామ్మూర్తి, ఆళ్ల వెంకటేష్, ఆళ్ల సూరిబాబు, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు గనిసెట్టి సత్యనారాయణ, మండల నాయకులు ఎస్ బ్రహ్మాజీ, పెంటకోట జోగినాయుడు, అంగనవాడీ యూనియన్ నాయకులు రామలక్ష్మి, అంజలి, ఆశ యూనియన్ నాయకులు ఉమాదేవి పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక చట్టాలు, హక్కుల రక్షణకు ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ పిలుపునిచ్చారు. మద్దిపాలెం సిఐటియు జోన్ కమిటీ ఆధ్వర్యంలో 21వ వార్డు చినవాల్తేరు కొటక్ స్కూల్ రోడ్డులో మేడే సాంస్కృతిక సంబరాలు నిర్వహించారు. అంతకు ముందు ప్రభుత్వ మానసిక వైద్యశాల నుంచి పెద్దఎత్తున కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఆశా కార్యకర్తల కోలాటం ఆకట్టుకుంది. గ్యాస్ ధరతో ప్రజల ఇబ్బందులను కళ్ళకు కట్టే విధంగా ప్రదర్శనలు ఇచ్చారు. హెచ్‌బి.కాలనీ, పీతలవానిపాలెం కార్మికుల పిల్లలు పాటలకు డ్యాన్సులు వేశారు. వారి ప్రదర్శనలకు చప్పట్ల వర్షం కురిసింది. ఈ ప్రదర్శన, సభకు ముఖ్యవక్తగా హాజరైన కుమార్ మేడే ప్రాధాన్యతను వివరించారు. సంఘం జోన్ కార్యదర్శి పి.వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా నాయకులు పి.మణి, కుమార్ మంగళం, ఎ.సీతాలక్ష్మి, ఎ.సింహాచలం, జెఆర్.నాయుడు, కనకరాజు, ఎ.అప్పారావు, రాజు, ఎం.చంటి, కె.కుమారి, అనపర్తి అప్పారావు, పద్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ మొత్తం కార్యక్రమం నిర్వహణను కొటక్ స్కూల్ తోపుడుబండ్లు కార్మికసంఘం విజయవంతం చేసింది. ఉదయం మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు.



చినవాల్తేరులో నృత్యం చేస్తున్న చిన్నారులు

వేసవి శిబిరాలు ప్రారంభం



నక్కపల్లిలో అవగాహన కల్పిస్తున్న ఎంఇఒ, ఉపాధ్యాయులు,

ప్రజాశక్తి-యంత్రాంగం

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించారు.

నర్సీపట్నం టౌన్ : స్థానిక ఐదు రోడ్ల జంక్షన్‌లో శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాన్ని కె. ఎల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎవిఎస్ఎస్ మూర్తి ప్రారంభించారు. ముఖ్యఅతిథి ఎంఈఓ సాయి శైలజ మాట్లాడుతూ, వేసవి సెలవులలో జ్ఞాన సముపార్జన పొందాలని విద్యార్థులకు సూచించారు. ఏవిఎస్ఎన్ మూర్తి మాస్టారు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కెవి సుబ్బారావు, తెలుగు పండితులు నారాయణమూర్తి మాట్లాడారు. గ్రంధాలయధికారిని దమయంతి, ఉపాధ్యాయులు నారాయణరావు, విజయకుమారి పాల్గొన్నారు

నక్కపల్లి: మండలంలోని చినదొడ్డిగల్లు శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో విజ్ఞాన వేసవి శిబిరం నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు సరస్వతీ దేవి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. జూన్11 వరకూ ఈ శిబిరానికి విద్యార్థులు క్రమం తప్పకుండా వచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అప్పలరాజు, ఉపాధ్యాయులు వి.శ్రీదేవి, జి.అప్పారావు పాల్గొన్నారు .

కోటవురట్ల: గ్రంథాలయాలు విజ్ఞాన భాండా గారాలని కళాశాల ప్రిన్సిపాల్ కొండబాబు తెలిపారు. శాఖ గ్రంధాలయంలో విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభించారు. చిన్నారులు పుస్తకాలను నిరంతరం చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈఓపిఆర్డి ప్రేమ్ సాగర్, గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు పాల్గొన్నారు.



నర్సీపట్నంలో మాట్లాడుతున్న దమయంతి

కొత్తకోట: రావికమతం మండలం కొత్తకోట శాఖా గ్రంధాలయంలోగ్రంధాలయాధికారిణి వరహామణి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు బేతా నూకరాజు పలువురు ఈ శిబిరాన్ని ప్రారంబించారు.

గొలుగొండ: శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంను గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో ఎస్సై నారాయణరావు ప్రారంభించారు. రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణ పాల్గొన్నారు.

మాకవరపాలెం: వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాకవరపాలెం గ్రామ సర్పంచ్ అల్లంపల్లి శిరీష కోరారు.జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కె.సుందరావు, డి.రంగరాజు, ఎం.శేషగిరి పాల్గొన్నారు.

మునగపాక రూరల్: స్థానిక శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరాన్ని ఎంఇఒ వేణుగోపాలరావు ప్రారంభించారు జెడ్‌పి హైస్కూల్ హెచ్ఎం సూర్యనారాయణ, లైబ్రేరియన్ ఎల్‌వి.రమణ, విశ్రాంత ఉపాధ్యాయులు పెంటకోట తులసిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కె. కోటపాడు. : చౌడువాడ శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా లైబ్రేరియన్ ఎం.పద్మావతి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు.

సబ్బవరం: విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలని ఎంఇఒ ఎస్. అప్పలరాజు అన్నారు. స్థానిక శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొని, పుస్తక పఠనం ప్రాముఖ్యతను వివరించారు.

కశింకోట : స్థానిక శాఖా గ్రంథాలయలో వేసవి విజ్ఞానశిబిరాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పెంటకొట జ్యోతి ప్రారంభించారు రిటైర్మెంట్ ఉద్యోగి యల్లపు రామచంద్రరావు, వైసిపి నేత పెంటకొట శ్రీనివాసరావు, శిష్ట అప్పారావు గ్రంథాలయం అధికారి కె.వరలక్ష్మి పాల్గొన్నారు తాళ్ళపాలెం గ్రంథాలయంలో ఉపాధ్యాయులు బి సురేష్, బివి నరసింహమూర్తి, అచ్చర్ల గ్రామ కార్యదర్శి మదీనా మహేష్, గ్రంథాలయం అధికారి జగన్ పాల్గొన్నారు

దేవరాపల్లి: మండల కేంద్రంలోని శాఖగ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మప్రారంభించారు. లైబ్రేరియన్ ఒ.శ్రీనివాసరావు, బండారు దేముడు నాయుడు, గుల్లిపల్లి మురళి, మంగమ్మ పాల్గొన్నారు.

సింహాచలం: అడవివరం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని 98వ వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు కొనుగోలుకు సహకారం అందిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడవివరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇమ్మంది పైడిరాజు, రీడర్స్ క్లబ్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, గ్రంథాలయాధికారి నరసింహం, భాను అప్పల నరసయ్య పాల్గొన్నారు

పెందుర్తి: పెందుర్తి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాన్ని 96వ వార్డు కార్పొరేటర్ పీల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఎంపిటిసి మాజీ సభ్యులు శరగడం నరసింహమూర్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దివాకర్, గ్రంథాలయాధికారి బి.సూర్యకళ, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం మూర్తి, గ్రంథాలయ అభివద్ధి కమిటీ వైస్ ప్రెసిడెంట్ పథకంశెట్టి భూలోకరావు, ఆళ్ల సత్యనారాయణ, శరగడం రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని వైసిపి నాయకులు చందక సూరిబాబు, ఆనందపురం ఎంపీటీసీ రెడ్డి బాబు, విద్యా కమిటీ చైర్మన్ చందక అప్పలనాయుడు ప్రారంభించారు. కొట్టాడా సత్యమూర్తి ఆర్థిక సహాయంతో పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. మ్యాజిక్ బస్సు ఆర్గనైజర్ రమణ ఆధ్వర్యాన బాల బాలికలకు ఈవెంట్లు నిర్వహించారు. గ్రంథాలయాధికారి బివిఎస్ అప్పారావు, సచివాలయ సిబ్బంది, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ములగాడ : ప్రకాష్‌నగర్‌లోని మల్కాపురం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరాన్ని 61వ వార్డు వైసిపి అధ్యక్షులు డిపో సత్యనారాయణ ప్రారంభించారు. న్యాయవాది జికెవి.రాజు, పాత్రికేయులు సుంకర చలపతిరావు, రచయిత కె.సత్తిరాజు, కార్మిక నాయకులు బి.సత్యానందం, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయదేవి, మల్కాపురం జివిఎంసి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అరుణ కుమారి, గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్, నూకరాజు, రిసోర్స్ పర్సన్ తనూష తదితరులు పాల్గొన్నారు.